TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 158 బుధవారం, మే 13, 2026, పేజీలు - 08 వెల : 4/-

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 94906 17666

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపైనా

# చర్యలు తప్పవు

- రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం
- అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్
- ధాన్యం సేకరణ జరుగుతున్న తీరుపై ఆరా



**హైదరాబాద్ :** రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని ఆదేశించారు. గన్ని బ్యాగులు, హమా లీల కొరత లేకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్?కు తరలించాలన్నారు. ధాన్యం సేకరణలో జాప్యం : రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ధాన్యం సేకరణలోని సమస్యలపై వివరాలను తెలుసుకున్నారు. గత కొద్ది రోజులుగా ధాన్యం సేకరణలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర జాప్యం జరుగుతుందని రైతన్నలు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పూర్తి వివరాలను ఆయా జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. లారీలు అందుబాటులో ఉండాలి : సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు సరిపడా లారీలను అందుబాటులోకి తీసుకురాని కాంట్రాక్టర్లను ఉపేక్షించవద్దని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలని చెప్పారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ల పైనా చర్యలు : ధాన్యం, మొక్కజోన్న కొనుగోలు సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రతీ అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. ఈ పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపైనా చర్యలకూ ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గిడ్డంగుల సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ సాఫీగా జరగాలి : సేకరించిన ధాన్యాన్ని తాత్కాలికంగా రైతు బజార్లు, ఫంక్షన్ హాల్స్?కు తరలించాలని సూచించారు. వెసులుబాటు ఆధారంగా అక్కడి నుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలు వేసుకోవాలన్నారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు తలెత్తవద్దన్నారు. అవసరమైన చోట పోలీసుల సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు నివేదికలు పంపాలని తెలిపారు.

## మంత్రి పొన్నం వ్యాఖ్యలతో మాకు


# సంబంధం లేదు



**హైదరాబాద్, మే12 :** తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. (మంగళవారం) గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియా తో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరించుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవు.. పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని మహేశ్ గౌడ్ వ్యాఖ్యాని ంచారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చా రు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని తెలిపారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకు రావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపో తుందని తేల్చిచెప్పారు. పారదర్శకం గా విచార ణ..'నారీ శక్తి' అని నినాదాలు చేసే బీజేపీ, ఇప్పుడు బాలికపై జరిగిన దాడి విషయంలో మౌనంగా ఉండటం దేనికి సంకేతం..? అని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. బాలిక కుటుంబ సభ్యులను భగీరథ్ బెదిరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. నిజమని తేలితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం, కుల మతాల ప్రభావం లేకుండా పారదర్శకంగా విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. నిందితుడు ఎంతటి శక్తిమంతుడైనా సరే, తాము అండగా నిలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## 23 లక్షల మంది విద్యార్థుల

# భవిష్యత్తుతో ఆటలా?



**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న నీట్ 2026) పరీక్ష రద్దు వ్యవహారంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. పగలూ రాత్రి కష్టపడి చదివిన సుమారు 23 లక్షల మంది విద్యార్థులను కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన మానసిక వేదనకు గురిచేసిందని ఆయన మండిపడ్డారు. పరీక్షా పత్రాలు లీక్ కావడం వల్ల ఏకంగా పరీక్షనే రద్దు చేయాల్సి రావడం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని, ఇది దేశానికే సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు. గత అనుభవాల నుండి ప్రభుత్వం పాఠాలు నేర్చుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. 2024లో జరిగిన లీకేజీ ఉదంతం తర్వాత కూడా వ్యవస్థను చక్కదిద్దడంలో కేంద్రం విఫలమైందని ఆయన పేర్కొన్నారు. పరీక్షకు ఒక రోజు ముందే వందకు పైగా ప్రశ్నలు బయటకు రావడం చూస్తుంటే విద్యా వ్యవస్థలో లోపాలు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థమవుతోందని, దీనివల్ల కష్టపడి చదివే విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లీకేజీ వ్యవహారం వెనుక ఎంతటి వారున్నా వదిలిపెట్టకూడదని, వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బాధ్యులందరినీ కఠినంగా శిక్షించడంతో పాటు, వాస్తవాలను దేశం ముందు ఉంచాలని కోరారు. అలాగే, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత త్వరగా మళ్లీ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు, మే 3న జరిగిన ఈ పరీక్షలో పారదర్శకత లోపించిందని భావించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూూ), పరీక్షను రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. 'గెస్ పేపర్' పేరుతో ప్రశ్నలు బయటకు రావడంతో దర్యాప్తు సంస్థలు కీలక ఆధారాలు సేకరించాయి. దీంతో వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పోకూడదనే ఉద్దేశంతో ఈ కేసును కేంద్ర ప్రభుత్వం సీబీఐ (జదీ×) కి అప్పగించింది. అసలు ఈ పేపర్ ఎలా బయటకు వచ్చింది? దీని వెనుక ఉన్న ముఠాలు ఎవరు? అనే కోణంలో సీబీఐ అధికారులు లోతైన విచారణ జరుపుతున్నారు.

### శబరిమల ఆచారాల్లో సంస్కరణ కావాలని ప్రజలు కోరితే మేము అంగీకరిస్తాం



**శబరిమల:** శబరిమలలోకి రుతుక్రమ వయసు గల మహిళలను మినహాయించడం ఒక నిషిద్ధం అవుతుందా? లేదా? అనేది అంతిమంగా వ్యక్తిగత మనస్సాక్షికి సంబంధించిన విషయమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రజలు తమ ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల ద్వారా ఈ పద్ధతికి సామాజిక సంస్కరణలు అవసరమని సమష్టిగా నిర్ణయిస్తే, అటువంటి సంస్కరణలను కోర్టు అంగీకరించే అవకాశం ఉందని వ్యాఖ్యానించింది. శబరిమల ఆలయం సహా ప్రార్థనా స్థలాల్లో మహిళ వివక్షపై దాఖలైన పిటిషన్లు, దావూదీ బోహ్రాలతో సహా పలు మతాలు పాటిస్తున్న మత స్వేచ్ఛ పరిధి, విస్తృతికి సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ మంగళవారం జరిగింది.

## తెలుగు రాష్ట్రాలకు తాగునీటి విడుదల

# కేఆర్ఎంబీ నిర్ణయం

- ముగిసిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం
- తెలంగాణ, ఏపీ తాగునీటి అవసరాల మేరకు నీటి విడుదలకు నిర్ణయం
- శ్రీశైలం, సాగర్ నుంచి నీటి విడుదలకు కుదిరిన అంగీకారం




**హైదరాబాద్ :** తెలంగాణ, ఏపీ తాగునీటి అవసరాల మేరకు నీటి విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీశైలం, సాగర్ నుంచి నీటి విడుదలకు కేఆర్ఎంబీ అంగీకారం తెలిపింది. సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీలు, తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి 6 టీఎంసీలు వినియోగానికి కేఆర్ఎంబీ అనుమతిచ్చింది. ఏపీ ఇప్పటికే ఎక్కువ నీరు వాడుకుందని సమావేశంలో తెలిపిన తెలంగాణ సాగర్‌లో ఏపీకి 10 టీఎంసీలు పోగా మిగిలిన మొత్తం నీరు తమకే చెందుతుందని తెలిపింది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 14న మరోసారి సమావేశం : త్రిసభ్య కమిటీ సమావేశం సాఫీగా సాగిందని ఏపీ ఈఎన్‌సీ నరసింహమూర్తి తెలిపారు. ఆగస్టు 15 వరకు ఏపీ నీటి అవసరాల కోసం 10 టీఎంసీలు, తెలంగాణకు శ్రీశైలం నుంచి 5, సాగర్ నుంచి 16 టీఎంసీలు వినియోగించుకోవచ్చని ఏపీ ఈఎన్‌సీ ప్రకటించింది. ఈ నెల 14న జరిగే బోర్డు సమావేశంలో మిగిలిన అంశాలపై చర్చిస్తామని పేర్కొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తాగునీటి అవసరాలపై చర్చించి నిర్ణయం తీసుకునేందుకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశమైంది. హైదరాబాద్‌లోని జలసౌధ వేదికగా కేఆర్?ఎంబీ సభ్య కార్యదర్శి సతీష్ కాంబోజ్, తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్ బాబు, ఏపీ జలవనరుల శాఖ ఈఎన్సీ నర్సింహమూర్తి సమావేశమయ్యారు.

## సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం..

# వాహనాల దగ్ధం




**సంగారెడ్డి జిల్లా, మే 12:** సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. పటాన్‌చెరులోని శ్రీరామ్ ఆటో ఫైనాన్స్‌కు చెందిన వాహనాల గోడౌన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ మంటల్లో మూడు టిప్పర్లు, డీసీఎం, రెండు ఆటోలు దగ్ధమయ్యాయి. సమాచారం అందు కున్న అగ్నిమాపక అధికారులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వాహనాల గోడౌన్‌లో మంటలు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోడౌన్‌లో నిల్వ ఉంచిన వాహనాల మధ్య నుంచి మంటలు వ్యాపిం చాయి. క్షణాల్లోనే మంటలు తీవ్రరూపం దాల్చ డంతో గోడౌన్ మొత్తం దగ్ధమైంది. అక్కడ పార్క్ చేసిన పలు కార్లు పూర్తిగా కాలిపోయినట్లు సమాచారం. ప్రమాద కారణాలపై ఆరా.. అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమా దం జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పోలవరం పూర్తికి సహకరించండి.




**అమరావతి:** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కేంద్రం పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. ముఖ్యంగా 2027లో వచ్చే గోదావరి పుష్కరాల నాటికల్లా ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రజలకు అంకితం చేయాలన్నదే తమ లక్ష్యమని, దీనికి అవసరమైన సాంకేతిక, ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే తాను ఐదు సార్లు ప్రాజెక్టును సందర్శించి పనులను పర్యవేక్షించానని, పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రికి వివరించారు. ప్రాజెక్టు పనుల్లో ఎదురవుతున్న కొన్ని అడ్డంకులను తొలగించాలని ఈ సందర్భంగా సీఎం కోరారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రజాభిప్రాయ సేకరణ పెండింగ్‌లో ఉండటం వల్ల గతంలో ఇచ్చిన 'స్టాప్ వర్క్ ఆర్డర్'ను శాశ్వతంగా రద్దు చేయాలని కోరారు. దీనివల్ల పనులు ఆటంకం లేకుండా సాగుతాయని పేర్కొన్నారు. అలాగే, తొలి దశలో 41.15 మీటర్ల మేర నీటిని నిల్వ అవసరమైన పనులను పూర్తి చేయాలని, డయాఫ్రం వాల్ మరియు ఇతర డ్యామ్ పనుల పురోగతిని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.


# నేను జైలుకు వెళ్లా: తెలంగాణ గవర్నర్



**హైదరాబాద్, మే 12:** స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమానవీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సి ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, ఫీల్ ది జైల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం జైల్లో గడిపిన వారు ఎలా ఉండేవారనే విషయం ఈ మ్యూజియంను చూస్తే తెలుస్తుందన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ మ్యూజియంలో ఉన్నది కేవలం ఇతిహాసానికి సంబంధించిన వస్తువులు కాదన్నారు. స్వాతంత్రానికి ముందు జైళ్లలో ఉన్నవారు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొ న్నారో ఈ మ్యూజియం ద్వారా తెలుస్తుందని చెప్పారు. శిక్షల పేరుతో సంస్కారాన్ని, శరీరాన్ని, మనస్తత్వాన్ని విరగ్గొట్టే ప్రయత్నం చేశారని బ్రిటిష్ పాలనలో సాగిన అకృత్యాలను ఆయన వివరించారు. మన కోసం మన పూర్వీకులు పడ్డ కష్టాన్ని తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రజలకు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో తాను పలుమార్లు జైలుకు వెళ్లానన్నారు. ఎమర్జెన్సీ సమయంలో 21 రోజులు తాను జైల్లో ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పుడే జైలు ఎలా ఉంటుందో తనకు తెలిసిందని వివరించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నవీన్ కు ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు

**నర్సంపేట మే 12 (నమస్తే భారత్ ) :**
నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ కి రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారంతో పాటు కళాశాల అభివృద్ధి కోసం రూ.1,00,000/- మరియు రూ.10,000/- నగదు ప్రోత్సాహక చెక్కును అందజేయడం కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ, ఈ పురస్కారం తన వ్యక్తిగత విజయమే కాకుండా కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సమిష్టి కృషికి లభించిన గుర్తింపని అన్నారు. ఒక ప్రభుత్వ కళాశాల కూడా సంకల్పం, క్రమశిక్షణ, సమిష్టి కృషి ఉంటే రాష్ట్రంలోనే ఆదర్శ విద్యాసంస్థగా నిలవగలదని మేము నిరూపించామని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం మా బాధ్యత మాత్రమే కాదు, అది మా లక్ష్యమని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో వెలుగునింపే విద్యా దీపంగా కళాశాలను నిలుపుతానని, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, సాంకేతిక వనరులు, పరిశోధన, విద్యార్థుల అభివృద్ధి కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ కళాశాలగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థుల కలలను నిజం చేయడం కోసం అధ్యాపక బృందంతో కలిసి మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ డిగ్రీ





కళాశాల, నర్సంపేటను తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ విద్యా సంస్థగా నిలబెట్టడం తన కల అని తెలిపారు. విద్య, విలువలు, విజన్ అనే మూడు అంశాల ఆధారంగా కళాశాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ ప్రతి తరగతి గది ఒక స్ఫూర్తి కేంద్రంగా, ప్రతి విద్యార్థి ఒక నాయకుడిగా ఎదగాలనే లక్ష్యంతో పనిచేస్తామని చెప్పారు. పోటీ పరీక్షల శిక్షణ, డిజిటల్ లెర్నింగ్, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు మరియు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, ఉన్నత విద్యాశాఖ అధికారులకు, అధ్యాపకులకు, బోధనేతర సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**- పూజలో పాల్గొన్న సర్పంచ్ దాసరి రమేష్ ,భక్తులు**

**ఖానాపురం మే 12 (నమస్తే భారత్ ) :**
ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించమని ఆలయ ప్రధాన అర్చకులు పర్వతపు శివప్రసాద శాస్త్రి ఆధ్వర్యంలో భక్తుల గోత్రనామాలతో అర్చన చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ పూజలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి, అభయాంజనేయ స్వామి దీవెనలతో ప్రజలు, పాడిపంట సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం హనుమాన్ స్వాములు 41 రోజుల కఠోర దీక్ష ఇరుముడి సందర్భంగా ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, పార్టీ నాయకులు వల్లెపు శ్రీనివాస్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సికేఎం కళాశాలలో ముగిసిన యోగా శిబిరం




**వరంగల్ మే12 (నమస్తే భారత్) :** సికేఎం గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లాస్థాయి మాస్ యోగా శిబిరం మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వరంగల్ జిల్లా సమన్వయకర్త నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోచయ్య , రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రేమలతాదేవి సంధానకర్తలుగా వ్యవహరించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం, క్రమశిక్షణ, మానసిక ప్రశాంతత పెంపొందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. యోగా ద్వారా శారీరక ఆరోగ్యం మాత్రమే కాక మానసిక స్థైర్యం, ఏకాగ్రత, జీవన విలువలు కూడా పెరుగుతాయని ఆయన తెలిపారు. విద్యా వారోత్సవాలు కేవలం కార్యక్రమాల సమాహారం మాత్రమే కాకుండా విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం,



ఆరోగ్య చైతన్యం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించే మహత్తర వేదిక అని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వం విద్యా రంగాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందని జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సమిష్టి భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగుతున్నా యన్నారు. అందుకు సహకరిస్తున్న ప్రతి ఆచార్యుడు, సిబ్బంది, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన సి కె ఎమ్ కళాశాల ప్రిన్సిపల్ ఎ. ధర్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగా అలవాటు చేసుకుంటే ఒత్తిడి తగ్గి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. విద్యా వారోత్సవాల ద్వారా ప్రభుత్వం విద్యతో పాటు ఆరోగ్యం, సామాజిక బాధ్యత, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రొఫెసర్ పోచయ్య మాట్లాడుతూ యోగా భారతీయ సంస్కృతి యొక్క అమూల్యమైన వారసత్వం. నేటి వేగవంతమైన జీవనశైలిలో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగా ఎంతో అవసరం. ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవి శ్వాసం పెరుగుతాయి. ప్రేమలత దేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యాన్ని కూడా సమానంగా పరిరక్షించుకోవాలని అన్నారు. ఆరోగ్యవంతమైన యువతే సమాజానికి బలమైన భవిష్యత్తును నిర్మిస్తుంది. విద్యా వారోత్సవాల ద్వారా ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, సంస్కృతి, సామాజిక విలువలను సమన్వయం చేస్తూ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోంది. యోగా గురువు వేదం సత్యం విద్యార్థు లకు మరియు అధ్యాపకులకు యోగా ప్రాధాన్యతను వివరిస్తూ మాట్లాడుతూ, "ప్రతి రోజు కనీసం 30 నిమిషాలు యోగా చేస్తే శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. యోగా భారతీయ సంస్కృతికి ప్రతీక మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన జీవితానికి మార్గదర్శకం" అని తెలిపారు. అనంతరం వివిధ యోగాసనాలు, ప్రాణాయామ పద్ధతులను ప్రదర్శిస్తూ పాల్గొన్న వారికి సాధన చేయించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ విజయ పాల్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ సతీష్ కుమార్, ఆయేషా,అనిల్, శ్రీనివాస్, రాంబాబు, రమేష్ వరంగల్ జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఆచార్యులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదువులలో ములుగు జిల్లాకు ప్రాధాన్యత కల్పించాలి

**- టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ దారావత్ దేవా నాయక్ డిమాండ్**

**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
రాష్ట్ర ప్రభుత్వంలో ఉండే నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులలో ములుగు జిల్లా కు ప్రాధాన్యత కల్పించాలి అని టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి దారావత్ దేవా నాయక్ డిమాండ్ చేశారు గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ములుగు నియోజకవర్గం నుండి ఇద్దరు రాష్ట్ర చైర్మన్లు ఉండే వాళ్ళు అని మరి ఇప్పుడు ములుగు జిల్లా అంటే ఎందుకు చిన్నచూపు చూస్తున్నారో చెప్పాలి అని డిమాండ్ చేశారు రాష్ట్రము స్థాయిలో ఇచ్చే నామినేట్ పదవులు అయిన చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ములుగు జిల్లా కు రాకుండా కొంతమంది కుట్రలు చేస్తున్నారు అని తెల్ల బట్టలు వేసుకుంటే ఓర్వడం లేదని ప్రజల అందరికి అర్థం అయింది అని ఓట్ల రూపంలో గట్టిగ బుద్ది చెప్తారు అని అసలు ములుగు జిల్లా ఇందులో ముఖ్యంగా తాడ్వాయి మండలం వారికీ రాష్ట్ర కార్పొరేషన్ పదవులు ఇవ్వాలి అని కోరారు.



# గుప్త నిధులను రికవరీ చేయాలి


**- స్కూల్ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి**
**- చారిత్రక శివాలయం కూల్చివేతపై బిఆర్ ఎస్ ఫిర్యాదు**



**ఖానాపురం మే12 (నమస్తే భారత్) :**
వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్ నగర్ లోని చింతలవనంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అంటూ పురాతన శివాలయం కూల్చివేతకు ప్రత్యక్షంగా పరోక్షంగా కారకులైన అధికారులునాయకులు ,కాంట్రాక్టర్ ఆలయ కూల్చివేతలో వాడినటువంటి మిషన్లను వాటి ఓనర్లు డ్రైవర్లపై కేసు నమోదు చేసి చోరీ చేయబడిన చారిత్రక గుప్త నిధుల సంపదను రికవరీ చేయాలని బిఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు , మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు అశోక్ నగర్ లో కాకతీయులు నిర్మించిన చారిత్రక శివాలయాన్ని కూల్చిన వారిపైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఖానాపురం పోలీస్ స్టేషన్ లో ఖానాపురం మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సంబంధించి అశోక్ నగర్ గ్రామంలోనే అనువైన స్థలం కావలసినంత ఉండగా చారిత్రక గుడిని కూల్చి గుడికింద సుమారు 24 అడుగుల లోతు గొయ్యి తవ్వడం ముమ్మాటికి గుప్త నిధుల వేట కోసమే అనేది బలమైన సాక్ష్యంగా కనిపిస్తున్నదన్నారు. ప్రభుత్వ అధికారుల ఎండోమెంట్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ అధికారుల అనుమతి లేకుండా అర్ధరాత్రి గుడిని కూల్చడం నిధుల దోపిడి కోసమే నన్నారు. గతంలో దేవాదాయ భూమిగా ఉన్న స్థలాన్ని ఈరోజు కావాలని కుట్రపూరితంగా ప్రభుత్వ స్థలంగా మార్చడంలోనే కుట్ర దాగి ఉందని విమర్శించారు. సంబంధిత ఆర్కియాలజీ ఎండోమెంట్ శాఖల పర్మిషన్ లేకుండా గుడిని కూలగొట్టిన వారి పైన తక్షణమే క్రిమినల్ కేసులో నమోదు చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నమని తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు , మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ,మహలక్ష్మి వెంకటనర్సయ్య ,ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్ ,మౌళన ,గుగులోత్ బాలు నాయక్ ,వేణుక్రిష్ణ , బాబురావు,అబోతుఅశోక్ ,ప్రవీణ్ ,తిరుపతిరెడ్డి, వల్లె శ్రీను ,జాటోత్ బాలు
బిఆర్ ఎస్ మండల పార్టీనాయకులు, క్లస్టర్ బాధ్యులు, అనుబంధ సంఘాల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు , పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# తీవ్రమైన వడగాలుల హెచ్చరిక

**తెలంగాణ ప్రజలారా, మే 14 నుండి మే 21 వరకు తెలంగాణలో సుదీర్ఘ వడగాలులకు సిద్ధంగా ఉండండి**




**ములుగు జిల్లా ప్రతినిధి నమస్తే భారత్**
రెడ్ మార్క్ చేసిన జిల్లాల్లో మే 14 నుండి తీవ్రమైన వేడి ఉంటుంది, కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు 47లీజ కి కూడా చేరవచ్చు ఈ రోజుల్లో వడదెబ్బ తగిలే అవకాశం ఎక్కువగా ఉంది తెలంగాణ ప్రజలు ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ వాసులు అప్రమత్తంగా ఉండాలని, వీలైనంత వరకు మధ్యాహ్నం ప్రయాణాలను మానుకోవాలని విజ్ఞప్తి హైదరాబాద్ ఈఉష్ణోగ్రతలు 42-44లీజ వరకు ఉండవచ్చు. దయచేసి అప్రమత్తంగా ఉండండి


# విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి





**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సమ్మర్ క్లాసులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని విద్యలో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. సమ్మర్ క్లాసుల ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలపై మరింత అవగాహన పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం స్థానిక హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల సుఖసంతోషాలు, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్న సూచనల మేరకు



**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
తేదీ;12-05-2026 మంగళ వారం గోవిందరావుపేట మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన గొంది ప్రమీల కూతురు వివాహం సందర్భంగా అమ్మాయిని పెళ్లికూతురుని చేసే కార్యక్రమానికి ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి హాజరై కాబోయే పెళ్లికూతురుని ఆశీర్వదించారు ఈకార్యక్రమంలో మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**నమస్తే భారత్ :-మరిపెడ**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్ ) అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్.రవి.ఆధ్వర్యంలో.నిర్వహించబడింది.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ, ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటామని గుర్తుచేశారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో మరియు రోగుల ప్రాణాలు కాపాడటంలో నర్సుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. రాత్రింబవళ్లు శ్రమిస్తూ రోగులకు అమ్మలా సేవలు అందించే నర్సుల సేవలు ఎల్లప్పుడూ స్మరణీయమని ఆయన పేర్కొన్నారు.సిబ్బందికి ఘన సన్మానం.నర్సుల. దినోత్సవాన్ని.పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న నర్సింగ్ స్టాఫ్, పారామెడికల్ సిబ్బంది, మరియు ఇతర ఆరోగ్య కార్యకర్తలను శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో వారు చూపుతున్న ప్రతిభను, అంకితభావాన్ని వైద్యాధికారులు అభినందించారు.పాల్గొన్న ప్రముఖులు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పూజిత, డాక్టర్ స్వామి, డాక్టర్ సౌజన్య,నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, సూపర్‌వైజర్ లక్ష్మి కుమారి,పల్లె దవాఖాన సిబ్బంది ఝాన్సీ,ఉపేంద్ర, అఖిల,సౌజన్య, సరిత, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య,నర్సింగ్ ఆఫీసర్స్ పి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు.

# టీలావత్ తండాలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ శంకుస్థాపన

**- గాలివారిగూడెం సర్పంచ్ నారెడ్డి కవితా రెడ్డి, సుదర్శన్ రెడ్డి దంపతులు**



**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని టీలావత్ తండాలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గాలివారిగూడెం సర్పంచ్ నారెడ్డి కవితా రెడ్డి, సుదర్శన్ రెడ్డి దంపతులు తమ సొంత ఖర్చులతో ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చారణల నడుమ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించగా గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయ నిర్మాణం పూర్తయిన అనంతరం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవనుందని గ్రామ పెద్దలు తెలిపారు.సర్పంచ్ కవితా రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం ఆలయ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు సహకరించి ఆలయ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# బోడ దేవులీ ప్రార్ధవ దేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించినా

**- మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**



**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని బోడఅమృతండా కి చెందిన.. బోడ దేవులీ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి ప్రార్ధవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన. మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంట.5వ వార్డు కౌన్సిలర్ భాస్కర్, రెడ్డి, చరణ్, వీరన్న, వికీ, సాయి, బాలు, మంచ, రామకోటి, సాయికృష్ణ, మునేష్, వస్త్రం, తదితరులు పాల్గొన్నారు

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ ) పాఠశాల భవన నిర్మాణానికి రూ.70 లక్షల వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం

**- ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్**



**నమస్తే భారత్ :-మరిపెడ**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గిరిపురం ఎక్స్ రోడ్ వద్ద కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ ) పాఠశాల భవన నిర్మాణానికి రూ.70 లక్షల వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కేజీబీవీ పాఠశాల నిర్మాణంతో స్థానిక విద్యార్థినులకు మెరుగైన విద్యా వసతులు అందుబాటులోకి వస్తాయని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో.తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా ఎస్పీ శ్రీసుధీర్ రామ్నాథ్ కేకన్ సూచనల మేరకు

**- నార్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల యువతకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే విధంగా డ్రగ్స్ వలన కలిగి నష్టాలను తెలియజేయుటకు ప్రోగ్రాం లో భాగంగా మేడారం గ్రామంలో యువతకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది**



**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**



తాడ్వాయి మండలము లోని నార్లాపూర్ పోలీస్ స్టేషన్ వారి అచ్చ కమలాకర్ మరియు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావు తదితరులు పాల్గొని యువతకు తమ వంతుగా వారి సందేశాలను అందించారు అనంతరం టోర్నీలో నార్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జట్లు టోర్నమెంట్లో పాల్గొన్నారు ఇందులో రన్నరప్ గా కాల్వపల్లి గ్రామ యువత నిలువగా విజేతగా పడిగాపూర్ గ్రామం యువత నిలిచారు క్రీడా



ప్రతిభావంతులకు ఎస్సై అచ్చ కమలాకర్ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావుతో కలిసి మంగళవారం ట్రోఫీలను అందించి అభినందించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విజేతలు మరింత బాగా ప్రాక్టీస్ చేసి జిల్లాస్థాయిలో నార్లాపూర్ పోలీస్ స్టేషన్ తరపున విజేతలుగా నిలవాలని సూచించారు

# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షైఖ్ చాంద్ పాషా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్‌గా నియమితులైన పి.వి. శ్రీనివాస్ రావును కలిసి అభినందించారు

**హైదరాబాద్:**సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మరియు అంతర్జాతీయ సామాజిక కార్యకర్త షైఖ్ చాంద్ పాషా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్‌గా ప్రతిష్టాత్మక పదవికి నియమితులైన పి.వి. శ్రీనివాస్ రావును కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన చాంద్ పాషా, తన సామాజిక మరియు రాజకీయ ప్రయాణంలో పి.వి. శ్రీనివాస్ రావు అందించిన నిరంతర సహాయం మరియు ప్రోత్సాహాన్ని గుర్తు చేసుకున్నారు. తాను 2007 ప్రాంతంలో దుబాయ్ నుంచి తిరిగి వచ్చినప్పుడు, పి.వి. శ్రీనివాస్ రావు రాజ్ న్యూస్‌లో చీఫ్ ఎడిటర్‌గా పనిచేస్తున్న సమయంలో తమ పరిచయం ప్రారంభమైందని తెలిపారు.

తన ప్రయాణం గురించి మాట్లాడుతూ, ఆ సమయంలో గల్ఫ్ వలస కార్మికుల సమస్యలు అత్యంత తీవ్రమయ్యాయని, ముఖ్యంగా విదేశాల్లో మరణించిన కార్మికుల మృతదేహాలను భారత్‌కు తీసుకురావడం వంటి అంశాలు పెద్ద సవాలుగా మారాయని అన్నారు. ఆ సమయంలో పి.వి. శ్రీనివాస్ రావు మరియు రాజ్ న్యూస్ మీడియా బృందం గల్ఫ్ సంబంధిత సమస్యలను టెలివిజన్ మరియు వార్తల ద్వారా ప్రాధాన్యంగా చూపించి ఎంతో సహకారం అందించారని చెప్పారు.

అంతేకాకుండా, తెలంగాణ ఉద్యమ సమయంలో గల్ఫ్ వలస కార్మికుల సమస్యలు ప్రధాన ప్రజా సమస్యగా మారాయని, రాజ్ న్యూస్ టీవీ రిపోర్టర్లు, బ్యూరో సభ్యులు మరియు గ్రౌండ్ లెవల్ జర్నలిస్టులు తన ప్రయత్నాలకు బలమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. వారి సహకారం మరియు మీడియా ప్రచారంతో గల్ఫ్ కార్మికుల సమస్యలు తెలంగాణ ఉద్యమంలో ఒక ముఖ్యమైన అంశంగా మారాయని చెప్పారు. కష్టకాలంలో ఎల్లప్పుడూ తనను ప్రోత్సహించి, అండగా నిలిచిన పి.వి. శ్రీనివాస్ రావుకు చాంద్ పాషా కృతజ్ఞతలు తెలిపారు.అనేక సంవత్సరాలు గడిచినా తమ అనుబంధం ఇప్పటికీ ఫోన్ కాల్స్, వాట్సాప్ సంభాషణలు మరియు నిరంతర సంప్రదింపుల ద్వారా కొనసాగుతోందని తెలిపారు. పి.వి. శ్రీనివాస్ రావు అందించిన ప్రోత్సాహం మరియు సహకారంతో గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం మరియు సామాజిక సేవల కోసం పనిచేసే పలు ఎన్‌జీఓలను స్థాపించి విస్తరించగలిగానని చాంద్ పాషా పేర్కొన్నారు.పి.వి. శ్రీనివాస్ రావు అంకితభావం మరియు ప్రజాసేవను ప్రశంసిస్తూ, అనేక సంవత్సరాల కృషి మరియు నిబద్ధత తర్వాత ఆయనకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ పదవి లభించిందని తెలిపారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ప్రజలకు మరియు మీడియా రంగానికి




ఆయన అంకితభావంతో సేవలందిస్తున్నారని చెప్పారు.జగిత్యాలలో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల గురించి మాట్లాడుతూ, సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి మరియు సంజయ్ కుమార్‌కు సంబంధించిన రాజకీయ పరిస్థితుల కారణంగా తాను క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొన్నానని చాంద్ పాషా వెల్లడించారు. అయోమయం మరియు భావోద్వేగ ఒత్తిడితో దాదాపు మూడు నెలల పాటు తాను నిర్ణయం తీసుకోలేకపోయానని, చివరికి పూర్తిగా ఆలోచించకుండా రాజీనామా సమర్పించానని తెలిపారు.

అయితే, ఈ విషయం తెలుసుకున్న వెంటనే పి.వి. శ్రీనివాస్ రావు వ్యక్తిగతంగా ఫోన్ చేసి కాంగ్రెస్ పార్టీని విడిచి వెళ్లవద్దని సూచించారని చెప్పారు. తనలాంటి నిజాయితీ గల మరియు అంకితభావంతో పనిచేసే నాయకులు పార్టీలో కొనసాగాలని, నిజమైన సేవ మరియు కట్టుబాటు ఎప్పటికైనా గుర్తింపు పొందుతాయని శ్రీనివాస్ రావు ప్రోత్సహించారని చాంద్ పాషా తెలిపారు.దీనికి అనంతరం చాంద్ పాషా తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విజయ్ భాస్కర్‌ను కలిసి మాట్లాడారని, వారు కూడా పార్టీకి రాజీనామా చేయవద్దని తనను ఒప్పించారని చెప్పారు. గల్ఫ్ వలస కార్మికులు మరియు ఎన్‌ఆర్‌ఐలకు సంబంధించిన అంశాలపై తన పని ఎంతో విలువైనదని ప్రశంసిస్తూ, అదే దిశగా కొనసాగాలని సూచించారని తెలిపారు. చివరికి తన రాజీనామా లేఖను ఆమోదించలేదని, తాను కూడా కాంగ్రెస్ పార్టీలోనే తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నానని చెప్పారు.సమాజం కోసం నిజాయితీగా పనిచేసే వారు అనేక సవాళ్లు మరియు అపార్థాలను ఎదుర్కొంటారని, కానీ చిన్న చిన్న రాజకీయ సమస్యలతో నిరుత్సాహపడకూడదని సీనియర్ నాయకులు తనకు సూచించారని గుర్తు చేసుకున్నారు. వారి మార్గదర్శకత్వంతో ప్రేరణ పొందిన తాను కాంగ్రెస్ పార్టీ మరియు దాని ఎన్‌ఆర్‌ఐ విభాగం ద్వారా ప్రజాసేవను కొనసాగించేందుకు మళ్లీ కట్టుబడి ఉన్నానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచే తనకు మద్దతుగా నిలిచిందని, మీడియా నుంచి కూడా బలమైన సహకారం లభించిందని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి నాయకత్వంలో 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ వలస కార్మికుల కుటుంబాల కోసం ?1 లక్ష పరిహార పథకం మరియు ఎన్‌ఆర్‌ఐ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమాలు అనేక గల్ఫ్ వలస కుటుంబాలకు ఉపయోగపడ్డాయని చెప్పారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో బాధిత కుటుంబాలకు ఇచ్చే పరిహారాన్ని ?5 లక్షల వరకు పెంచారని తెలిపారు. అలాగే తాను ప్రస్తుతం మేనిఫెస్టో కమిటీ సభ్యుడిగా పనిచేస్తూ ప్రజా మరియు ఎన్‌ఆర్‌ఐ సమస్యలపై చురుకుగా పని చేస్తున్నానని పేర్కొన్నారు.అదే సమయంలో స్థానిక రాజకీయ పరిస్థితులు మరియు అపార్థాలు తనను భావోద్వేగంగా బాధించాయని అంగీకరించారు. ఒక సీనియర్ పార్టీ కార్యకర్తగా గ్రామీణ స్థాయిలో పనిచేసే నాయకుల కృషికి సరైన గౌరవం మరియు గుర్తింపు లభించాలని తాను భావిస్తున్నానని తెలిపారు. తాను ఎప్పుడూ పదవుల కోసం పనిచేయలేదని, గల్ఫ్ వలస కార్మికులు మరియు సమాజం కోసం చేసిన సేవకు గుర్తింపు మాత్రమే ఆశించానని స్పష్టం చేశారు.చివరిగా చాంద్ పాషా మాట్లాడుతూ, అన్ని నిరాశలను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ ఎన్‌ఆర్‌ఐ విభాగంలో మళ్లీ పూర్తిస్థాయిలో చురుకుగా పనిచేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. గతంలోలాగే గల్ఫ్ వలస కార్మికులు మరియు ప్రజలకు అదే అంకితభావం మరియు నిబద్ధతతో సేవలను కొనసాగిస్తానని చెప్పారు.

# సింగరేణి కాలరీస్ కంపెనీ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా మణుగూరు హెచ్ పి గ్యాస్ సరఫరా కొనసాగింపు పట్ల హర్షం

**- నేటి నుంచి మొదలైన హెచ్.పి సింగరేణి గ్యాస్ సిలిండర్ ల సరఫరా.**

**- రిజిస్ట్రేషన్ పొందిన సింగరేణి కార్మికుడి గృహానికే గ్యాస్ సిలిండర్ పంపిణీ.**

**నమస్తే భారత్: భద్రాది కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**

సింగరేణి సూపర్ బజార్ యం డి .బి.రాజ గోపాల్ కి, డి వి జి నల్ జనరల్ మేనేజర్ కె దేవదాస్ కు, హెచ్ పి గ్యాస్ సేల్స్ ఆఫీసర్ కు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన. ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి. ఏరియాలో ఇతర ఏజెన్సీల ద్వారా సింగరేణి కార్మికులకు అనధికారికంగా హెచ్.పి గ్యాస్ సిలిండర్ ల పంపిణీ వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతుండడమే కాక సింగరేణి కాలరీస్ కంపెనీ కో ఆపరేటివ్ ఏజెన్సీ (సూపర్ బజార్) ప్రాధాన్యత దెబ్బతింటుందని సింగరేణి సూపర్ బజార్ ద్వారా నే కార్మికులకు త్వరితగతిన గ్యాస్ సరఫరా పంపిణీ చేపట్టాలని సింగరేణి కాలరీస్ కంపెనీ కో ఆపరేటివ్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ బి. రాజ గోపాల్ (డీజియం పర్సనల్) కి, రీజినల్ మేనేజర్ కె దేవదాస్కి ఏరియా టి బి జి కె యస్ చేసిన విజ్ఞప్తి పై సంబంధిత అధికారులు స్పందించడం పట్ల ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.. మంగళ వారం నుంచి మణుగూరు సింగరేణి సూపర్ బజార్ ద్వారా హెచ్ పి గ్యాస్ సిలిండర్ ల సరఫరా ప్రారంభం కావడం సంతోషకరమైన అంశం అని ఆయన తెలియచేశారు ఏరియాలో హెచ్ పి గ్యాస్



పంపిణీ లో సిబ్బంది చేసిన అవకతవకల వల్ల గత కొద్ది రోజులుగా హెచ్ పి గ్యాస్ సిలిండర్ లు నిలుపుదల చేసిన సూపర్ బజార్ యాజమాన్యం మంగళవారం నుంచి గ్యాస్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం పట్ల ఏరియా కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలియచేశారు..డోర్ డెలివరీ ల పేరిట గోడౌన్ నుంచి గ్యాస్ సిలిండర్ లు తీసుకొని వాటిని సక్రమంగా పంపిణీ చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్ల ఏర్పడిన దుస్థితి మరల ఏరియాలో పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. .ఏప్రియల్ మాసం వరకు గ్యాస్ సిలిండర్ రిజిస్ట్రేషన్ పొందిన వారిలో చాలా మంది కార్మికులకు ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా గ్యాస్ సిలిండర్ లు పొందడం జరిగిందని మే నెలలో రిజిస్ట్రేషన్ చేసుకొని గ్యాస్ సిలిండర్ ల కోసం ఎదురు చూస్తున్న వారందరి వివరాలను గ్యాస్ ఏజెన్సీ వారు పరిశీలన చేసి కార్మిక గృహానికె నేరుగా గ్యాస్ సరఫరా పంపిణీ చేసే విధంగా చొరవ చూపాలని ఆయన తెలియచేశారు.హెచ్ పి.గ్యాస్ కోసం ఏ ఒక్క కార్మికుడు గ్యాస్ గోడౌన్ దగ్గరకు రాకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న కార్మికుడి గృహానికే నేరుగా గ్యాస్ సిలిండర్ సరఫరా చేసే విధంగా సూపర్ బజార్ యాజమాన్యం ప్రణాళికలు చేపట్టిందని యాజమాన్య సేవలు కార్మికులు ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఏజెన్సీ లతో సంబంధాలు లేకుండా హెచ్ పి గ్యాస్ పంపిణీ పై శాశ్వత పరిష్కారం చూపిన సూపర్ బజార్ యం డి రాజ గోపాల్ గారికి డివిజనల్ మేనేజర్ కె దేవదాస్ గారికి, హిందుస్థాన్ పెట్రోలియం సేల్స్ నిర్వాహకులకు ఏరియా సింగరేణి యాజమాన్యం వారికి మణుగూరు ఏరియా టి బి జి కె తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు

# నిలువునా చీలిన విజయ్‌కు మద్దతు ప్రకటించిన రెబల్ వర్గం!




**చెన్నై, మే 12:** తమిళనాడు కొత్త ముఖ్యమంత్రి విజయ్ ఎంఖ పార్టీ తన బలాన్ని నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, నిలువునా చీలిపోయింది. పార్టీ సీనియర్ నేతలు సి.వి. షణ్ముగం, ఎస్.పి. వేలుమణి నేతృత్వంలోని రెబల్ వర్గం ముఖ్యమంత్రి విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది.
పార్టీ జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామిపై షణ్ముగం వర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రత్యర్థి పార్టీ అయిన ణవీఖ సాయంతో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు జూూ ప్రయత్నించారని, ఇది పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధమని వారు ఆరోపించారు. 'మా పార్టీ ణవీఖ ని వ్యతిరేకించేందుకే పుట్టింది. 53 ఏళ్లుగా మేము అదే పోరాటం చేస్తున్నాం. ణవీఖ తో కలిస్తే మా పార్టీ అస్తిత్వమే దెబ్బతింటుంది. అందుకే గెలిచిన విజయ్ పార్టీ మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం' అని షణ్ముగం స్పష్టం చేశారు. 'మేము ఇప్పుడు ఎటువంటి ఎన్నికల ముందున్న కూటమిలో లేము. పార్టీని బలోపేతం చేసుకోవడమే మా లక్ష్యం. అందుకే విజయ్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నాం.' అని సి.వి. షణ్ముగం చెప్పారు.
మరోవైపు, పార్టీని విడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారంటూ రెబల్ నేతలపై జూూ వర్గం మండిపడుతోంది. తమిళ రాజకీయాల్లో ఈ ఆధిపత్య పోరు ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది.
ఎమ్మెల్యేల బలం: కు ఉన్న 47 మంది ఎమ్మెల్యేలలో దాదాపు 30 మంది షణ్ముగం, వేలుమణి వెంటే ఉన్నట్లు సమాచారం. ఇది విజయ్ ప్రభుత్వానికి పెద్ద ఊరటనిస్తోంది. విజయ్ నేతృత్వంలోని కూటమికి ఇప్పటికే 120 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. ఇప్పుడు రెబల్స్ కూడా తోడవడంతో అసెంబ్లీలో ఆయన బలం మరింత పెరగనుంది. మే 13న జరగనున్న ఫ్లోర్ టెస్ట్ (విశ్వాస పరీక్ష) విజయ్‌కు సులభం కానుంది.
నటుడు విజయ్ తన రాజకీయ రంగప్రవేశం చేసిన మొదటి ఎన్నికల్లోనే (2026) అద్భుత విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే పూర్తి మద్దతు కీలకంగా మారింది.

# తమిళనాడు:ూవీవీఖ పార్టీలో కుదుపు, ఏకైక ఎమ్మెల్యేపై దినకరన్ వేటు!



**చెన్నై, మే 12:** తమిళనాడులో ఎన్నికల అనంతరం ఊహించని రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం వ్యవస్థాపకుడు, ప్రధాన కార్యదర్శి టి.టి.వి. దినకరన్ తన పార్టీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే ఎస్. కామరాజ్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడులో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేసే క్రమంలో సంఖ్యాబలం కోసం ప్రయత్నిస్తున్న విజయ్ నేతృత్వంలోని ఎంఖ (తమిళగ వెట్రి కజగం) పార్టీకి కామరాజ్ మద్దతు తెలిపారనే వార్తలు ఈ వివాదానికి కేంద్రబిందువుగా మారాయి. కామరాజ్ స్వచ్ఛందంగా తమకు మద్దతు తెలుపుతూ లేఖ ఇచ్చారని, దానికి సంబంధించిన వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని విజయ్ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, దినకరన్ ఈ లేఖను, వీడియోను ఫోర్జరీ గా కొట్టిపారేశారు. విజయ్ పార్టీ గవర్నర్‌ను తప్పుదోవ పట్టిస్తోందని, ూ× సాంకేతికతను వాడి వీడియోలను సృష్టించారని ఆయన ఆరోపించారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి, ప్రత్యర్థి పార్టీకి మద్దతు పలికినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో, దినకరన్ తన ఏకైక ఎమ్మెల్యేపై వేటు వేశారు.
ఈ పరిణామం తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమవుతున్న విజయ్‌కు ఒక పక్క బలాన్ని ఇస్తుండగా, మరోపక్క దినకరన్ దీనిపై న్యాయపోరాటం, పోలీసు ఫిర్యాదులకు సిద్ధమవుతున్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు నిరోధక చట్టం కింద ఈ అంశాన్ని సవాలు చేస్తామని దినకరన్ హెచ్చరించారు. 'తమది స్వచ్ఛమైన రాజకీయం అని చెప్పుకునే ఎంఖ, ఇలాంటి ఫోర్జరీ లేఖలతో గవర్నర్‌ను కలవడం సిగ్గుచేటు.' అని టి.టి.వి. దినకరన్ వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయంతో అసెంబ్లీలో ూవీవీఖ ప్రాతినిధ్యం ప్రశ్నార్థకమైంది. అదే సమయంలో విజయ్ తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మేజిక్ ఫిగర్‌కు మరింత దగ్గరవుతున్నారు.

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన టీవీకే ఎమ్మెల్యే శ్రీనివాస సేతుపతి..



**ఢిల్లీ:** తమిళనాడు రాష్ట్రానికి చెందిన టీవీకే ఎమ్మెల్యే శ్రీనివాస సేతుపతి ఎపిసోడ్ మరో కీలక మలుపు తిరిగింది. మద్రాసు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టును ఎమ్మెల్యే సేతుపతి ఆశ్రయించారు. అసెంబ్లీలో టీవీకే పార్టీ బలపరీక్ష ఎదుర్కోవాల్సి ఉండగా.. దానికి దూరంగా ఉండాలంటూ హైకోర్టు ఆంక్షలు విధించింది. దీనిపై ఉన్నత న్యాయస్థానం మెట్లు ఎక్కారు ఎమ్మెల్యే. ఇటీవల జరిగిన తమిళనాడు ఎన్నికల్లో శివగంగై జిల్లా తిరుప్పత్తూరు నియోజకవర్గం చర్చనీయాంశమైంది. డీఎంకే అభ్యర్థి పెరియ కరుప్పన్‌పై ఒక్క ఓటు తేడాతో శ్రీనివాస సేతుపతి గెలుపొందారు. సేతుపతికి 83,375 ఓట్లు రాగా.. పెరియ కరుప్పన్ 83,374 ఓట్లు సాధించారు. అయితే, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయని.. రీకౌంటింగ్ నిర్వహించాలని హైకోర్టులో పెరియ కరుప్పన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై నేడు విచారణ చేపట్టిన ధర్మాసనం.. తుది తీర్పు వచ్చే వరకు ఎమ్మెల్యే సేతుపతి ఎలాంటి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనకూడదని ఆదేశించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఎమ్మెల్యే సేతుపతి ఆశ్రయించారు. ప్రజాప్రతినిధిగా తన హక్కులను కాపాడాలని ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. కాగా, ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందోనని తమిళనాడు రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది.

# బహిరంగ ప్రదేశాల్లో పార్టీ బ్యానర్లు, ఫ్లకార్డులు వద్దు.. క్యాడర్‌కు టీవీకే వార్నింగ్




**చెన్నై:** తమిళనాడులోని అధికార తమిళగ వెట్రి కళగం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి బ్యానర్లు, ఫ్లకార్డులు ప్రదర్శించవద్దని పార్టీ కార్యకర్తలకు ఆదేశాలిచ్చింది. ప్రజలకు అసౌకర్యం కలిగించడం కానీ, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించడం కానీ చేయవద్దని సూచించింది. ప్రజా సంక్షేమమే పార్టీకి అత్యంత ప్రాధాన్యమని, పార్టీ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. టీవీకే ప్రధాన కార్యదర్శి, మంత్రి ఎన్.ఆనంద్ ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. పార్టీకి సంబంధించిన డిస్‌ప్లేలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని, పార్టీ అధ్యక్షుడి అనుమతితోనే తాము ఈ ఆదేశాలు జారీ చేశామని ఆనంద్ పేర్కొన్నారు. 'తమిళనాడు ప్రజల సంక్షేమమే పరమావధిగా తమిళ వెట్రి కళగం ఏర్పాటయింది. తమిళ ప్రజల అభిమానాన్ని చూరగొని విజయం సాధించిన విజయ్ మనకు గురుతర బాధ్యత అప్పగించారు. ఆ లక్ష్యం దిశగా మనం తప్పనిసరిగా ప్రయాణం సాగించాలి' అని అన్నారు. బర్త్‌డే వేడుకలు, కుటుంబ వేడుకలు వంటి సందర్భాల్లో పార్టీ కార్యకర్తలు ఎవరూ వీధులు, బహిరంగ ప్రదేశాలు, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే చోట్ల బ్యానర్లు, పోస్టర్లు పెట్టవద్దని, ప్రజలకు అసౌకర్యం కల్గించవద్దని ఆ ప్రకటనలో కోరారు. ఇందుకు భిన్నంగా ఎవరు వ్యవహరించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ముళ్ల కంచెలకు భయపడం.. బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ..




**న్యూఢిల్లీ:** భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతంలో కంచె నిర్మాణం రెండు దేశాల మధ్య చర్చనీయాంశంగా మారింది. రెండు దేశాల మధ్య కంచె నిర్మాణం కోసం బీఎస్ఎఫ్‌కు భూమిని కేటాయిస్తూ పశ్చిమ బెంగాల్‌లోని నూతన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంపై తాజాగా బంగ్లాదేశ్ స్పందించింది. ముళ్ల కంచెలకు ఢాకా భయపడదని ఆ దేశ విదేశాంగ శాఖ సలహాదారు ఎం.హెచ్.కబీర్ వ్యాఖ్యానించారు పశ్చిమ బెంగాల్‌లో కొత్త ప్రభుత్వం చేసిన ఎన్నికల వాగ్దానాలను తాము గమనిస్తున్నామని, భారత్ అంతర్గత రాజకీయాల్లో తాము జోక్యం చేసుకోవాలనుకోవడం లేదని కబీర్ అన్నారు. అయితే తమ దేశ జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని పేర్కొన్నారు. తమ సంబంధాలు నేరుగా భారత కేంద్ర ప్రభుత్వంతోనే ఉంటాయని, రాష్ట్రాలతో తమకు సంబంధం లేదని చెప్పారు ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సవాళ్లు ఉన్నప్పటికీ, ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు ఇరు దేశాల నాయకత్వం కట్టుబడి ఉందన్నారుకాగా, అధికారంలోకి వచ్చిన తర్వాత 45 రోజుల్లో బంగ్లాదేశ్ వెంబడి ఉన్న సరిహద్దుల్లో కంచె నిర్మాణం చేపడతామని బీజేపీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత సీఎం సువేందు అధికారి తొలి మంత్రివర్గ సమావేశంలోనే ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. కంచె నిర్మాణం కోసం బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌కు భూమిని కేటాయించారు. ఈ కంచె నిర్మాణం 45 రోజుల్లో పూర్తవుతుందన్నారు.

# గెస్ పేపర్‌ను రాజస్థాన్‌కు పంపిన కేరళ ఎంబీబీఎస్ విద్యార్థి.. సర్క్యులేషన్‌లో 400 ప్రశ్నలు!



**జైపూర్:** నీట్ యూజీ 2026 పరీక్షను రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ పరీక్షకు సంబంధించిన 100 ప్రశ్నలు ముందుగానే రిలీజ్ కావడం వల్ల ఆ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఇవాళ ఎన్‌టీఏ ప్రకటించింది. అయితే రాజస్థాన్‌లోని స్పెషల్ ఆపరేషన్ గ్రూపు పోలీసులు ఈ కేసులో కూపీ లాగారు. మే 3వ తేదీ పరీక్ష జరగడానికి ముందు కేరళలోని ఎంబీబీఎస్ విద్యార్థి ఒకరు గెస్ పేపర్‌ను రాజస్థాన్‌కు పంపినట్లు తేల్చారు. అయితే ఆ టెస్ట్ మెటీరియల్ లేదా గెస్ పేపర్‌లో ఉన్న ప్రశ్నలే నీట్ పరీక్షలో వచ్చినట్లు అనుమానిస్తున్నారు. రాజస్థాన్ ఎస్‌ఓజీ డీజీపీ ఆనంద్ కుమార్ శ్రీవాత్సవ దీని గురించి వివరణ ఇచ్చారు. గెస్ పేపర్ కేరళ నుంచి వచ్చినట్లు తేలిందన్నారు. కేరళలో మెడిసిన చదువుతున్న ఓ విద్యార్థి ఆ మెటీరియల్‌ను పంపినట్లు ప్రాథమికంగా నిర్ధారించామన్నారు. ఇప్పటి వరకు ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు కాలేదన్నారు. ప్రాథమిక సమాచారాన్ని సేకరిస్తున్నామన్నారు. అయితే మెడికల్ విద్యార్థికి గెస్ పేపర్ ఎలా వచ్చిందన్న కోణంలో కూడా విచారణ చేపడుతున్నామన్నారు. గెస్ పేపర్‌ను రిలీజ్ చేసిన విద్యార్థి వివరాలను పోలీసులు వెల్లడించలేదు. కానీ అతను రాజస్థాన్ రాష్ట్ర నివాసితుడు అని తెలిసింది. అయితే తాత్కాలికంగా డబ్బులు సంపాదించేందుకు ఆ గెస్ పేపర్‌ను తయారు చేశాడా లేదా అన్న కోణంలో విచారిస్తున్నారు. గెస్ పేపర్‌ను తయారు చేసి చీటింగ్ చేశారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఏడీజీపీ విశాల్ భన్సల్ తెలిపారు. మే 3వ తేదీ పరీక్ష కన్నా ముందు సుమారు 400 ప్రశ్నలు సర్క్యులేట్ అయ్యాయి. ఇక బయోలజీ, కెమిస్ట్రీ సబ్జెక్టుకు చెందిన ప్రశ్నలు దాదాపు ఒకేలా ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. దీన్ని క్రిమినల్ కోణంలో విచారిస్తున్న నేపథ్యంలో ఇంకా కేసును రిజిస్టర్ చేయలేదని భన్సల్ వెల్లడించారు. రాజస్థాన్‌లోని సికర్‌లో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌కు కేరళ నుంచి మెటీరియల్ పంపినట్లు విచారణలో తేలిందన్నారు. ఇక అక్కడ నుంచి వాట్సాప్ ద్వారా ఆ ప్రశ్నలు వైరల్ అయ్యాయన్నారు. నీట్ పరీక్ష వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే 20 మంది అనుమానితులను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కానీ పోలీసులు మాత్రం దీన్ని ఇంకా ధ్రువీకరించలేదు. డెహ్రాడున్, సికర్, జున్‌జున్ ప్రదేశాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫీల్డ్ లెవల్ ఎంక్వైరీలు, సోదాలు చేపడుతున్నారు. మే 3వ తేదీన జరిగిన పరీక్షకు సుమారు 22.7 లక్షల మంది హాజరయ్యారు. ఎంబీబీఎస్, బీడీఎస్‌తో పాటు ఇతర మెడికల్ అనుబంధ కోర్సు ప్రవేశం కోసం నీట్ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పరీక్షను నిర్వహిస్తోంది. దీనికి బాస్‌గా ప్రదీప్ కుమార్ జోషీ ఉన్నారు. 2024 నీట్ స్కామ్ జరిగినప్పుడు కూడా ఆయనే ఎన్‌టీఏ హెడ్‌గా ఉన్నారు. ఆ ఏడాది సుమారు 1500 మంది విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించారు. ఆ సంవత్సరం బీహార్‌లో నీట్ పేపర్ లీకైన విషయం తెలిసిందే. నీట్ గెస్ పేపర్‌ను ఒక్కో స్టూడెంట్‌కు సుమారు 5 లక్షలకు అమ్ముకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

# వాటర్ మిలన్ తిని బాలుడు మృతి.. మరో ముగ్గురు చిన్నారులు ఆస్పత్రిపాలు



**చత్తీస్‌గఢ్:** చత్తీస్‌గఢ్‌లో విషాదం జరిగింది. వాటర్ మిలన్ తిన్న 15 ఏళ్ల బాలుడు మరణించాడు. మరో ముగ్గురు చిన్నారులు ఆస్పత్రిపాలయ్యారు. ఈ ఘటన జంజ్‌గిర్--చంపా జిల్లాలోని ఘుర్‌కోట్ గ్రామంలో సోమవారం జరిగింది. అధికారుల వివరాల ప్రకారం.. కొంతమంది పిల్లలు కుటుంబంతో కలిసి తమ అమ్మమ్మ వాళ్లింటికి వచ్చింది. ఆదివారం సాయంత్రం వాళ్లు ఇంట్లో ఉన్న వాటర్ మిలన్ తిన్నారు. కొద్దిసేపట్లోనే వాటర్ మిలన్ తిన్న పిల్లలకు వాంతులు, విరేచనాలు ప్రారంభమయ్యాయి. ఆ వెంటనే శ్వాస సంబంధిత సమస్యలు ఎదురయ్యాయి. అందులో అఖిలేష్ దివార్ (15) తీవ్ర అనారోగ్య సమస్యని ఎదుర్కొన్నాడు. వెంటనే ఆ బాలుడిని కుటుంబ సభ్యులు జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత మిగతా ముగ్గురు పిల్లలు శ్రీ దివార్ (4), పింటూ దివార్ (12), హితేష్ దివార్ (13) కూడా ఇవే సమస్యలు ఎదుర్కొన్నారు. వెంటనే వీరిని కూడా అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. అయితే, వీరిలో అఖిలేష్.. ఆస్పత్రికి వెళ్లేలోపే ప్రాణాలు కోల్పోయారని వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ వాటర్ మిలన్ ఉదయం కోశారు. ఆ రోజు సాయంత్రం తిన్నారు. ఈ క్రమంలో ఆ వాటర్ మిలన్ విషతుల్యం అయ్యిందొచ్చని అనుమానిస్తున్నారు. మరణించిన బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. పిల్లలు తిన్న వాటర్ మిలన్ శాంపిల్స్‌ను అధికారులు సేకరించారు. అలాగే, కొయ్యకుండా ఉంచిన ఇంకో వాటర్ మిలన్‌ను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# అసెంబ్లీ సాక్షిగా.. సనాతన ధర్మంపై ఉదయనిధి మళ్లీ అవే వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలతో గతంలో విమర్శలు ఎదుర్కొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి, తమిళనాడు అసెంబ్లీలో డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ మంగళవారంనాడు కూడా అదే తరహాలో వ్యాఖ్యలు చేశారు. ప్రజలను విడదీసే సనాతన ధర్మాన్ని రూపుమాపాలని అసెంబ్లీలో మాట్లాడుతూ అన్నారు. తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారంలో 'తమిళ్ తాయ్ వాల్తు'ను చివర్లో ఆలపించడంపై ఉదయనిధి స్టాలిన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. తొలుత వందేమాతరం, ఆ తర్వాత జాతీయగీతం ఆలపించి, చివర్లో తమిళ్ తాయ్ ఆలపించారని అన్నారు. రాష్ట్ర గీతాన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో ముందే ఆలపించాలని, దానిని వెనక్కి నెట్టడం సరికాదని అన్నారు. మరోసారి ఇలా జరక్కుండా ప్రభుత్వం చూసుకోవాలని సూచించారు. పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారంలో వందేమాతరం అసలు ఆలపించలేదని, అక్కడి గవర్నర్ ఎవరో అందరికీ తెలుసునని అన్నారు. ఒకే కాలేజీలో చదువుకున్నాం..విజయ్, తాను ఒకే కాలేజీలో చదువుకున్నామని, పరిపాలన విషయంలో డీఎంకే సీనియర్ అని, తమ అనుభవాలను, సూచలను సీఎం విజయ్ స్వీకరించాలని సూచించారు. విజయ్ తమ నేతను, ఇతర పార్టీల నేతలను కలుసుకున్నారని, అసెంబ్లీలోనూ ఇదే తరహా రాజకీయ మర్యాద కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. సభలో అధికార, విపక్షాలు వేర్వేరుగా కూర్చున్నప్పటికీ అంతా కలిసికట్టుగా తమిళనాడు అభివృద్ధికి కృషిచేయాల్సి ఉంటుందన్నారు.


# మావిగన్' అంటూ నీతిలేని వ్యాఖ్యలు మాట్లాడుతున్నారు.. జగన్ అండ్ కోపై మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం



**కృష్ణా జిల్లా మచిలీపట్నం, మే 12 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏపీని అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక జగన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. ఈరోజు(మంగళవారం) మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డి లాంటి దుర్మార్గుడి చూపు రాష్ట్రంపై పడకూడదని నాడు ఆయన తండ్రే తరిమేశారని ఆరోపించారు. ప్రజావేదిక కూల్చివేతతో జగన్ రెడ్డి రాష్ట్రంపై తన దుర్మార్గాలకు శ్రీకారం చుట్టారని దుయ్యబట్టారు.ఐదేళ్లు అరాచకం సృష్టించారు..మూడు రాజధానుల పేరుతో అధికారంలో ఉన్న ఐదేళ్లు అరాచకం సృష్టించారని మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహించారు. భూములిచ్చిన రైతన్నలను పోలీసుల లాఠీలతో కొట్టించి, బూటు కాళ్లతో తన్నించారని విమర్శించారు. పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కేసినోళ్లు కూడా నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని క్విడ్ ప్రో కో ద్వారా ప్రజల ఆస్తులను దోచిన దుర్మార్గుడని మండిపడ్డారు. ఐదేళ్లు అడ్డగోలుగా దోచుకుని అమరావతి నిర్మాణంపై నిందలేయడం సిగ్గుచేటని అన్నారు. మావిగన్ అంటూ ఇప్పుడు మాట్లాడే వైసీపీ నేతలు.. గత ఐదేళ్లు ఏం చేశారు? అని ప్రశ్నించారు. జగన్ రెడ్డికి భజన చేయడం తప్ప వైసీపీ నేతలు సొంత బుర్రలు వాడటం మానేశారని ఎద్దేవా చేశారు.

రాష్ట్రాభివృద్ధి పట్టదా..?అమరావతే రాజధాని అని ఒకసారి.. మూడు రాజధానులని మరొసారి.. ఇప్పుడు మావిగన్ అంటూ నీతి లేని మాటలు మాట్లాడుతున్నారని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. కృష్ణా గుంటూరు జిల్లాల్లోని వైసీపీ నేతలు జగన్ రెడ్డికి భజన చేయడం తప్ప రాష్ట్రాభివృద్ధి పట్టదా? అని నిలదీశారు. మూడు ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాయలసీమకు గతంలో కియా, ఇప్పుడు డ్రోన్స్, డిఫెన్స్, రాయల్ ఎన్ ఫీల్డ్ తీసుకొచ్చామని ప్రస్తావించారు. ఉత్తరాంధ్రలో భోగాపురం, గూగుల్ డేటా సెంటర్, అర్సెలార్ మిట్టల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పుడు నీతులు మాట్లాడుతున్న బియ్యం దొంగ ఐదేళ్లలో బందరు పోర్టు ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేర్ని నాని తన స్థాయి మరిచి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గురించి మాట్లాడుతున్నారని కొల్లు వ్యక్తం చేశారు.

# రాయలసీమను సీఎం చంద్రబాబు సస్యశ్యామలం చేశారు: మంత్రి ఫరూక్



**పశ్చిమగోదావరి జిల్లా, మే12 :** రాయలసీమను సీఎం చంద్రబాబు సస్యశ్యామలం చేశారని ఏపీ మైనార్టీ శాఖ మంత్రి మహ్మద్ ఫరూక్ వ్యాఖ్యానించారు. రాయలసీమకు నేడు చంద్రబాబు వల్లే సాగునీరు వస్తోందని పేర్కొన్నారు. ఈరోజు (మంగళవారం) పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి ఫరూక్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలోని కొండల చుట్టూ ఉన్న చెరువులన్నీ నింపి తెలుగు గంగ ద్వారా రైతులకు తమ ప్రభుత్వం సాగునీరు అందిస్తోందని తెలిపారు.గతంలో అనంతపురం జిల్లా దేశంలో వెనుకబడిన జిల్లాల్లో రెండోదిగా ఉండేదని మంత్రి చెప్పుకొచ్చారు. నేడు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా అంతా సస్యశ్యామలమై జీడీపీలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు.

# టెన్త్‌లో ఉత్తమ మార్కులు.. గురుకుల విద్యార్థులకు మంత్రి సవిత సత్కారం



**విజయవాడ, మే 12:** టెన్త్ క్లాస్‌లో మంచి మార్కులు సాధించిన గురుకుల విద్యార్థులను మంత్రి సవిత సత్కరించారు. దాదాపు 400 మంది విద్యార్థులకు పురస్కారాలు, మెమొంటోలను అందజేశారు. టెన్త్ క్లాస్‌లో ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థిని, నంద్యాలకు చెందిన సాయి శ్రీ 596 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం అంతా బీసీ సంక్షేమ స్కూల్స్‌వైపే చూడ్డానికి కారణం ప్రిన్సిపాల్స్, సెక్రటరీస్, డైరెక్టర్లు అని అన్నారు. బీసీ సంక్షేమ స్కూళ్లలో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు నిరూపించారన్నారు. వేదిక మీద చాలామంది గవర్నమెంట్ స్కూళ్లలో చదువుకున్నవారే ఉన్నారన్నారు. 'తల్లిదండ్రులు మమ్మల్ని నమ్మి.. మీ బిడ్డలను బీసీ సంక్షేమ స్కూల్స్‌కు పంపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు' అని మంత్రి అన్నారు. తల్లిదండ్రులు కోరుకున్న విధంగానే విద్యార్థులకు మంచి మార్కులు వచ్చాయని తెలిపారు.రోజుకి 20 గంటలు పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ సంక్షేమ స్కూల్స్‌పై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. అధికారంలోకి రాగానే డైట్ బిల్లు రూ.110 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. మస్కిటో మెష్, ఇన్వెటర్స్, ఆర్వో ప్లాంట్స్, సన్న బియ్యం, 100 డేస్ యాక్షన్ ప్లాన్ వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇంట్లో ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' అందిస్తున్నామన్నారు.విద్యతో పాటు స్పోర్ట్స్ డెవలప్ చేసే దిశగా కృషి చేస్తున్నామని మంత్రి చెప్పారు. 1500 టాయిలెట్స్ బీసీ స్కూళ్లలో రెడీ అవుతున్నాయని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం మంచి రాజధాని నిర్మిస్తున్నామని తెలిపారు. ఎంజేపీ గురుకులాల్లో ప్రస్తుతం స్కూల్స్ మాత్రమే ఉన్నాయని.. 6 కాలేజీల ఏర్పాటుకు అనుమతి వచ్చిందని మంత్రి అన్నారు. బీసీ సంక్షేమ స్కూళ్లలో చదివే విద్యార్థులకు ఇంటర్నేషనల్ అవార్డ్స్ కూడా వచ్చాయన్నారు. బీసీ సంక్షేమ స్కూళ్లలో ఒక హాస్టల్ విద్యార్థికి 75 వేల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు.

# రైతులకు అన్యాయం జరిగితే సహించబోం: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, మే 12 :** రొయ్యల ఫీడ్ ధరలను కొన్ని ఫీడ్ కంపెనీలు పెంచడంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులతో చర్చించకుండా ధరలు పెంచడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. వనామీ ఫీడ్‌పై రూ.8, టైగర్ ఫీడ్‌పై రూ.10లు కొన్ని ఫీడ్ కంపెనీలు పెంచాయని పేర్కొన్నారు. ఈరోజు(మంగళవారం) అమరావతి వేదికగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. చట్టాన్ని పాటించాలని ఫీడ్ కంపెనీలను మంత్రి హెచ్చరించారు. పెంచిన ధరల అమలు నిలిపివేయాలని నోటీసులు జారీ చేశారు. ఫీడ్ ధరల పెంపు విషయంపై చట్టప్రకారం కమిటీలో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రైతులకు అన్యాయం జరిగితే సహించబోమని మందలించారు. ఆక్వా రైతుల పక్షాన ప్రభుత్వం ఎల్లప్పుడూ నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

# ఇంద్రకీలాద్రిపై వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



**విజయవాడ, మే 12:** ఇంద్రకీలాద్రిపై హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈరోజు(మంగళవారం) ఉదయం నుంచే ఆంజనేయ స్వామికి అభిషేకాలు, నాగవల్లి దళార్చన, ఆకుపూజలు నిర్వహించారు. నాలుగు ప్రధాన వేదికలపై హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఘాట్ రోడ్, ప్రధాన ఆలయం, మెట్ల మార్గం, సీతానగరం ఉపాలయాల్లో వేడుకలు నిర్వహించారు.ఆంజనేయ స్వామికి వేద పండితులు తమలపాకులతో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. హనుమాన్ జయంతి వేడుకలకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. హనుమ నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగింది. వేడుకల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై ఆలయాలను రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు.

# విజయవాడలో అగ్నిప్రమాదం.. గ్యాస్ సిలిండర్ పేలి ఒకరి మృతి



**విజయవాడ, మే12 :** విజయవాడలోని పటమటలంక ప్రాంతంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రత్యూష అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఎండల తీవ్రత కారణంగా షార్ట్ సర్క్యూట్ జరిగి ఏసీ అవుట్‌డోర్ యూనిట్‌లో మంటలు చెలరేగినట్లు సమాచారం. అనంతరం ఆ మంటలు పక్కనే ఉన్న గ్యాస్ సిలిండర్‌కు వ్యాపించడంతో భారీ పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఏసీ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రత్యూష అపార్ట్‌మెంట్ బాల్కానీలో ఏర్పాటు చేసిన ఎయిర్ కండీషనర్ అవుట్‌డోర్ యూనిట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కాసేపటికే మంటలు వేగంగా వ్యాపించి సమీపంలో ఉన్న గ్యాస్ సిలిండర్‌ను అంటుకున్నాయి. మంటలు గ్యాస్ సిలిండర్‌ను తాకడంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. పేలుడు తీవ్రతకు బాల్కనీ గోడ పూర్తిగా ధ్వంసమైంది. గోడ రాళ్లు ఎగిరిపడి పక్కన ఉన్న అపార్ట్‌మెంట్ వాసులకు తగిలాయి.రాయి తగిలి వ్యక్తి మృతి..పేలుడు సమయంలో ఎగిరి వచ్చిన రాయి శ్రీనివాసరావు అనే వ్యక్తి తలకు బలంగా తగిలింది. తీవ్ర గాయాలతో కుప్పకూలిన ఆయనను ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదం స్థానికులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. రంగంలోకి ఫైర్ సిబ్బంది..సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సమయానికి స్పందించడంతో మరింత పెద్దప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు.పోలీసుల చర్యలు..ఈ ఘటనపై పటమట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందా?, లేక ఇతర కారణాలున్నాయా? అనే కోణంలో విచారణ చేపట్టారు. అపార్ట్‌మెంట్‌లో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అనే అంశాలపై కూడా అధికారులు ఆరా తీస్తున్నారు.
స్థానికుల్లో భయం..ఈ ఘటనతో పటమటలంక ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. వేసవి కాలంలో ఎలక్ట్రికల్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఏసీ యూనిట్లు, గ్యాస్ హెచ్చరిస్తున్నారు.

# మరికొన్ని రోజుల్లో జీఏడీకి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాలు అప్పగిస్తాం: మంత్రి నారాయణ



**అమరావతి, మే12:** ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాస భవనాలు దాదాపుగా పూర్తయ్యాయని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. అధికారులు, మంత్రుల నివాస భవన నిర్మాణాలు తుది దశలో ఉన్నాయన్నారు. మంగళవారం రాజధాని అమరావతి ప్రాంతంలో మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు.అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ.. వారం రోజుల్లో ఎమ్మెల్యే, 20 రోజుల్లో ఎమ్మెల్సీ భవనాలు సాధారణ పరిపాలన (జీఏడీ) శాఖకి అప్పగిస్తామని వివరించారు. ఈ భవనాలకు సంబంధించిన మిగిలిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు. గ్రూప్ 1, గ్రూప్ 2 టవర్ల నిర్మాణ పనులు ముగింపు దశలో ఉన్నాయన్నారు. రైతుల్లో 98.6 శాతం మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని పేర్కొన్నారు.పలు వివాదాల కారణంగా కొన్ని ప్లాట్లు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# రైల్వే పోలీసులపై రాళ్లు రువ్విన దొంగలు.. రైల్వే ట్రాక్‌పై కాల్పులు..



గుంటూరు జిల్లాలో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. తమపై రాళ్లు రువ్విన దొంగలపై రైల్వే పోలీసులు కాల్పులు జరిపారు. పొన్నూరు సమీపంలో సోమవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. ఆ వివరాల్లోకి వెళితే.. సోమవారం రాత్రి రైల్వే పోలీసులు పొన్నూరు సమీపంలో గస్తీ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో దొంగలు వారిపై రాళ్లు రువ్వారు. దీంతో రైల్వే పోలీసులు వారిపై కాల్పులు జరిపారు. భయపడిపోయిన దొంగలు అక్కడినుంచి పారిపోయారు. ఆలూరు – కొండముడి మధ్య రైల్వే ట్రాక్‌పై ఈ కాల్పులు చోటు చేసుకున్నాయి. సమాచారం అందుకున్న పొన్నూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. గతంలో ఇదే మార్గంలో అప్పికట్ల వద్ద రైలులో చోరీ జరిగినట్లు తెలుస్తోంది.రైల్వే కూలీలుగా మావో యిస్టులు..తెలంగాణలోని వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం రుక్మాపూర్ రైల్వేస్టేషన్ వద్ద రైల్వే ట్రాక్ పనుల్లో కూలీలుగా పనిచేస్తున్న మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మహారాష్ట్ర పోలీసులు ఆదివారం అర్ధరాత్రి నలుగురు మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. ఆ నలుగురు మావోయిస్టులను ఛత్తీస్‌గఢ్ గడ్చిరోలి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాల నిఘా పెరగడంతో మావోయిస్టులు తప్పించుకుని ఇక్కడికి వచ్చినట్లు తెలుస్తోంది. కూలీల అవతారం ఎత్తిన వారిని తాండూరు పోలీసుల సహకారంతో మహారాష్ట్ర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
తెలంగాణ నుంచి మహారాష్ట్రకు తీసుకెళ్లిపోయారు.

# కొత్త వాహనాల రిజిస్ట్రేషన్.. 24 గంటల్లోనే పూర్తి: మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**అమరావతి, మే 12:** ఏపీలో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై 24 గంటల్లోనే కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయనున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. వాహనదారులకు వేగవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. డీలర్ టెంపరరీ రిజిస్ట్రేషన్ అనంతరం 24 గంటల్లోనే రిజిస్ట్రేషన్‌కు ఆమోదం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.
ఫ్యాన్సీ నంబర్ వాహనాలకు మాత్రమే మినహాయింపు ఉంటుందని మంత్రి తెలిపారు. గడువులోపు సంబంధిత అధికారులు స్పందించకపోతే ఆటోమేటిక్‌గా రిజిస్ట్రేషన్ ఆమోదం అయినట్లు పరిగణించనున్నట్లు తెలిపారు. సెలవు రోజుల్లో కూడా ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్‌ను ఆమోదిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లకు చెక్ పెట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, సులభంగా సేవలు అందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కొత్త విధానం అమలు చేయనున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు.

బుధవారం, మే 13, 2026
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## ధాన్యం కొనుగోళ్లలో తేమ, తరుగు పేరుతో జరిగే మోసాన్ని అరికట్టాలి : సునితాలక్ష్మారెడ్డి



మెదక్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ, తరుగు పేరుతో రెండు కిలోలకు పైగా అదనంగా తీసుకుంటున్నారని, దీన్ని వెంటనే నిలిపియాలని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయాలని జాతీయ రహదారిపై రైతులు, బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. రైతులకు మద్దతుగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రభుత్వం లారీల సమస్య, హమాలీల సమస్యను వెంటనే పరిష్కరించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు.అలాగే శివంపేట మండలం చిన్న గొట్టిముక్కల చౌరస్తా వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ధర్నా చేశారు. రైతుల ధర్నాకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు ప్రకటించారు. ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై రైతులు ధర్నా చేయడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు రైతులను బుజ్జగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# తూతూ మంత్రంగా గద్వాల మున్సిపాలిటీలో కూల్చివేతలు.. ప్రజల్లో అనుమానాలు!

గద్వాల:జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల పట్టణంలో మున్సిపల్ అధికారులు తూతూ మంత్రంగా ఆక్రమణలను తొలగిస్తున్నారు. వారం రోజుల కిందట ప్రధాన రహదారుల వెంట మార్కింగ్ చేసిన అధికారులు మంగళవారం నాడు పోలీసుల సహకారంతో ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టారు. అయితే పూర్తిస్థాయిలో ఆక్రమణలు తొలగించకుండా కేవలం ఫుట్‌పాత్‌ల వద్ద ఉన్న బోర్డులు, షెడ్లు మాత్రమే తొలగించడం ఇప్పుడు విమర్శలకు దారితీస్తోంది.



వారం కిందట ప్రధాన రహదారుల వెంట మార్కింగ్ చేసిన మున్సిపల్ అధికారులు.. షాపుల యజమానులు, తోపుడు బండ్ల వ్యాపారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణవేణి చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు.. అలాగే భీంనగర్ ప్రాంతంలో ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన షెడ్లు, తోపుడు బండ్లు, ఇతర సామగ్రిని స్వచ్ఛందంగా తొలగించుకోవాలవని సూచించారు. అయినప్పటికీ ఎవరూ స్పందించకపోవడంతో మున్సిపల్ అధికారులు రంగంలోకి దిగారు. పోలీసుల బందోబస్తు మధ్య జేసీబీ సహాయంతో తొలగింపు చర్యలు చేపట్టారు.పాదచారులకు ఇబ్బందిగా మారిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నామని మున్సిపల్ అధికారులు చెబుతున్నప్పటికీ.. మార్కింగ్ చేసిన ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో కూల్చివేతలు చేపట్టకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దుకాణాల ముందు ఏర్పాటు చేసిన బోర్డులు తొలగించి, చర్యలు తీసుకున్నామని మున్సిపల్ అధికారులు చెప్పుకుంటున్నారని స్థానికులు అంటున్నారు. ఆక్రమణల తొలగింపులో అందరికీ ఒకే నిబంధనలు వర్తించాలని.. మార్కింగ్ చేసిన ప్రాంతాలను పూర్తిగా తొలగించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేశారు.

# కుమారుడి తప్పునకు బండి సంజయ్ నైతిక బాధ్యత వహించాలి: వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్ : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సోకేసు, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రమంత్రి కుమారుడు పరారీలో ఉన్నాడని అనడం హాస్యాస్పదమని అన్నారు. సిట్ విచారణ పేరిట నిందితుడిని సీఎం రేవంత్ రెడ్డి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఒక మైనర్ బాలికకు డ్రగ్స్ ఇచ్చి, మద్యం తాగించి అత్యాచారం చేసినట్లు ఆరోపణలు వస్తున్నా.. పోలీసులు మూడు నెలలుగా ఫిర్యాదు తీసుకోకుండా తాత్సారం చేయడం వెనుక రాజకీయ ఒత్తిడి ఉందని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మీడియాలో వార్తలు వచ్చిన వెంటనే గత్యంతరం లేక పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. పోక్సో కేసులో బాధితు రాలికి రక్షణ కల్పించాల్సింది పోయి.. ఆమెపైనే హనీట్రాప్ కేసు పెట్టడం దారుణమని మండిపడ్డారు. మైనర్ బాలిక హనీట్రాప్ చేస్తుందా అని ప్రశ్నించారు. బాధితురాలిపైనే రివర్స్ కేసులు పెట్టడం చూస్తుంటే రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఒక్కటేనని అర్థమవుతుందని అన్నారు.బాధితురాలిపైనే రివర్స్ కేసులు పెట్టడం చూస్తుంటే రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఒకటేనని అర్థమవుతోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్‌ది ఫెవికాల్ బంధమని విమర్శించారు. వీళ్లిద్దరూ కలిసి వ్యాపారాలు చేస్తున్నారని, కుంభ కోణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అందుకే కేంద్రమంత్రి కొడుకుపై ఇంత పెద్ద నేరం మోపబడినా ప్రభుత్వం



మిన్నకుండిపోయిందని అన్నారు. ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా దీనిపై స్పందించకపోవడం వెనుక మర్మమేంటని ప్రశ్నించారు.పొద్దున లేస్తే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు మీద విషం చిమ్మే బండి సంజయ్.. తన కొడుకు చేసిన నేరంపై ఏం సమాధానం చెబుతారని వేముల నిలదీశారు. తన కొడుకుపై వచ్చిన పోక్సో కేసుపై నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని.. ఈ కేసులో రాజకీయ జోక్యం లేకుండా నిష్పక్ష పాతంగా విచారణ చేశారు.

## హైదరాబాద్‌లో దారుణం.. బాలుడిపై దాడి చేసిన 10 వీధికుక్కలు



హైదరాబాద్, మే 12: హైదరాబాద్‌లో మరోసారి వీధికుక్కలు రెచ్చిపోయాయి. ఇంటి బయట ఆడుకుంటున్న బాలుడిపై 10 వీధి కుక్కలు దాడిచేశాయి. ఈ ఘటనలో బాలుడు తీవ్రంగా గాయపడ్డారు. అతని పరిస్థితి విషమంగా ఉంది.వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేటకు చెందిన ఆద్విక్ అనే బాలుడు వేసవి సెలవులు కావడంతో హైదరాబాద్ బీఎన్ రెడ్డి నగర్ సమీపంలోని టీచర్స్ కాలనీలో ఉన్న బంధువుల ఇంటికి వచ్చాడు. సోమవారం నాడు ఇంటి సెల్లార్ పరిధిలో ఆడుకుంటుండగా 10 వీధి కుక్కలు ఒక్కసారిగా చిన్నారిపై విరుచుకుపడ్డాయి. చిన్నారి ఆరుపులు విన్న స్థానికులు వాటిని తరిమికొట్టారు. కానీ అప్పటికే కుక్కలు బాలుడి శరీరాన్ని ఛిద్రం చేశాయి. వీధికుక్కల దాడిలో బాలుడి తలపై చర్మం ఊడిపోయి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో బాలుడిని వెంటనే కామినేని ఆస్పత్రికి తరలించారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాలు.. పోటెత్తిన భక్తులు



కొండగట్టు: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. పెద్ద జయంతి సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున అభిషేకం అనంతరం లక్ష పూలతో పాటు ఫలాలతో మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. హనుమాన్ దీక్షా స్వాములు స్వామి వారి సన్నిధిలో మాల విరమణ చేసి ఇరు ముడులను సమర్పించారు.కాగా, హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో అర్ధరాత్రి దాటిన తర్వాత జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్లు కలిసి భక్తుల రద్దీని గమనించడంతోపాటు క్రమబద్ధీకరించారు.

# నీట్ పరీక్ష రద్దుపై కేంద్రం బాధ్యత వహించాలి: ఎంపీ చామల కిరణ్ రెడ్డి

హైదరాబాద్, మే 12: దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షను రద్దు చేశారని అన్నారు. నీట్ పరీక్ష రద్దుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, కేంద్ర మానవ వనరుల శాఖ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థులు తమ అకడమిక్ ఇయర్‌ను కోల్పోయే అవకాశం ఉందన్నారు. నీట్ పరీక్ష రద్దుపై బీజేపీ ప్రభుత్వం చర్చ



చేపట్టాలన్నారు.దేశంలో అనేక విషయాలపై చర్చ చేసే బీజేపీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంపై సమాధానం చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు. బీజేపీకి పాలనపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు, సామాన్యుడి అవసరం బీజేపీకి వద్దా అని నిలదీశారు. నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు ఖర్చు పెట్టి కోచింగ్‌లు ఇప్పించి నీట్ పరీక్ష రాయించారని తెలిపారు. రాజస్థాన్‌లో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్రం పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలన్నారు. విద్యార్థుల అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నేను జైలుకు వెళ్లా: తెలంగాణ గవర్నర్


హైదరాబాద్, మే 12: స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమానవీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సి ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, ఫీల్ ది జైల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం జైల్లో గడిపిన వారు ఎలా ఉండేవారనే విషయం ఈ మ్యూజియంను చూస్తే తెలుస్తుందన్నారు.తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ మ్యూజియంలో ఉన్నది కేవలం ఇతిహాసానికి సంబంధించిన వస్తువులు కాదన్నారు. స్వాతంత్రానికి ముందు జైళ్లలో



ఉన్నవారు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారో ఈ మ్యూజియం ద్వారా తెలుస్తుందని చెప్పారు. శిక్షల పేరుతో సంస్కారాన్ని, శరీరాన్ని, మనస్తత్వాన్ని విరగ్గొట్టే ప్రయత్నం చేశారని బ్రిటిష్ పాలనలో సాగిన అకృత్యాలను ఆయన వివరించారు.మన కోసం మన పూర్వీకులు పడ్డ కష్టాన్ని తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రజలకు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో తాను పలుమార్లు జైలుకు వెళ్లానన్నారు. ఎమర్జెన్సీ సమయంలో 21 రోజులు తాను జైల్లో ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పుడే జైలు ఎలా ఉంటుందో తనకు తెలిసిందని వివరించారు.గతంలో ఉత్తరప్రదేశ్‌లో కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో జైళ్ల శాఖ మంత్రిగా తాను పని చేశానని తెలంగాణ గవర్నర్ గుర్తు చేసకున్నారు. ఈ సందర్భంగా జైళ్లలో తాను పలు సంస్కరణలు తీసుకొచ్చానని తెలిపారు. ఈ సంస్కరణలతో ఖైదీలు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ రోజు మ్యూజియంలో చూసిన దృశ్యాలతో.. మళ్లీ ఆనాటి జ్ఞాపకాలు తనకు గుర్తుకు వచ్చాయన్నారు.ఖైదీలలో ప్రతి ఒక్కరూ క్రిమినల్స్ కాదని.. పరిస్థితులు వారిని ఆ సమయంలో నిందితులుగా మార్చాయని వివరించారు.


## ఇంటర్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల.. యాంటీ డ్రగ్ అఫిడవిట్ సమర్పిస్తేనే ప్రవేశాలు!

హైదరాబాద్ : ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాల షెడ్యూల్ విడుదలైంది. పాత పద్ధతిలోనే అడ్మిషన్లకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తెలంగాణ ఇంటర్ బోర్డు సోమవారం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈసారి ప్రవేశాల కోసం కొత్త నిబంధన చేర్చారు. యాంటీ డ్రగ్ అఫిడవిట్ సమర్పిస్తేనే ఇంటర్ అడ్మిషన్ జారీచేయాలని ఉత్తర్వులిచ్చారు. విద్యార్థి, తల్లిదండ్రులు ఈ అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. ఇలా సమర్పిస్తేనే అడ్మిషన్ కల్పించనున్నారు .తెలంగాణ వార్తలుజూన్ 1 నుంచి క్లాసులు ఇంటర్ ఫస్టియర్ మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభం కానున్నది. ఈ నెల 31వరకు దరఖాస్తులు విక్రయిస్తారు. జూన్ 30లోపు మొదటి విడత అడ్మిషన్లు పూర్తికానుండగా, క్లాసులు మాత్రం జూన్ 1 నుంచే ప్రారంభమవుతాయని



ఇంటర్‌బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ తెలిపారు. అఫిడవిట్ సమర్పించాలన్న నిబంధనపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులు న్యాయవాదుల చుట్టూ తిరగాల్సి వస్తుందని, ఈ నిబంధనను తొలగించాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీ శ్రీనివాస్, కే సురేశ్ కోరారు.

## తెలంగాణ నర్సులకు జర్మనీలో ఉపాధి కల్పిస్తాం: మంత్రి వివేక్



హైదరాబాద్, మే12 : తెలంగాణ రాష్ట్రంలోని నర్సులకు విదేశాల్లో ముఖ్యంగా జర్మనీలో అద్భుతమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యానించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక సమావేశంలో 'ట్రిపుల్ విన్' ప్రోగ్రాం వివరాలను వెల్లడించారు. ఈ ప్రోగ్రాం కింద శిక్షణ పొందిన సుమారు 79 మంది నర్సులు త్వరలోనే జర్మనీకి వెళ్లనున్నారని తెలిపారు. జర్మనీలో రోగులతో సంభాషించడానికి జర్మన్ భాష అత్యంత అవసరమని, అందుకే నర్సులకు 'బీ2' స్థాయి వరకు భాషా శిక్షణ ఇప్పిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు.ముఖ్యమంత్రి విదేశీ విద్యానిధి కింద, అభ్యర్థుల వీసా, ఇతర ఖర్చులపై ప్రభుత్వం 50శాతం సబ్సిడీ అందిస్తోందని హామీ ఇచ్చారు. ఏజెంట్ల చేతిలో మోసపోకుండా, ప్రభుత్వ సంస్థ అయిన 'టామ్‌కామ్' తున్నాయని స్పష్టం చేశారు.

# సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం.. ఆటో ఫైనాన్స్ గోడౌన్‌లో కార్లు దగ్ధం

సంగారెడ్డి జిల్లా, మే 12 : సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పటాన్‌చెరులోని శ్రీరామ్ ఆటో ఫైనాన్స్‌కు చెందిన వాహనాల గోడౌన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో భారీగా కార్లు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.వాహనాల గోడౌన్‌లో మంటలు..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోడౌన్‌లో నిల్వ ఉంచిన వాహనాల మధ్య నుంచి మంటలు వ్యాపించాయి. క్షణాల్లోనే మంటలు




తీవ్రరూపం దాల్చడంతో గోడౌన్ మొత్తం దగ్ధమైంది. అక్కడ పార్క్ చేసిన పలు కార్లు పూర్తిగా కాలిపోయినట్లు సమాచారం. అప్రమత్తమైన స్థానికులు..మంటలను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. భారీ ఎత్తున పొగలు ఎగసిపడటంతో పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. మంటలు మరింత వ్యాపించకుండా చర్యలు చేపట్టారు.ప్రమాద కారణాలపై ఆరా..అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# చేతికి వచ్చిన మ్యాచ్ చేజార్చుకున్న పంజాబ్.. మిడిల్ ఓవర్లలోనే ఢిల్లీకి టర్నింగ్ పాయింట్!

పంజాబ్ కింగ్స్ పూర్తిగా తమ చేతుల్లో ఉన్న మ్యాచ్‌ను చేజార్చుకుని చేదు ఓటమిని మూటగట్టుకుంది. ధర్మశాలలో జరిగిన హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో ఒక దశలో మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం చెలాయించిన పంజాబ్, చివరకు మిడిల్ ఓవర్లలో బౌలర్ల వైఫల్యంతో ఓటమిని చవిచూసింది. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత కంబ్యాక్‌తో 211 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి సంచలన విజయాన్ని నమోదు చేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 210/5 భారీ స్కోర్ నమోదు చేసింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లు వేగంగా పరుగులు చేయడంతో పాటు చివరి ఓవర్లలో కూడా బలమైన ఫినిషింగ్ రావడంతో జట్టు భారీ స్కోర్‌ను అందుకుంది. ఆ తర్వాత బౌలింగ్‌లో కూడా పవర్ ప్లేలోనే ఢిల్లీ టాప్ ఆర్డర్‌ను కూల్చివేసి మ్యాచ్‌పై పట్టు సాధించింది. 211 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీకి ప్రారంభంలోనే భారీ షాక్ తగిలింది. ఓపెనర్ అభిషేక్ పోరెల్ రెండో ఓవర్‌లో ఔట్ కాగా, కేఎల్ రాహుల్ మూడో ఓవర్‌లో పెవిలియన్ చేరాడు. సాహిల్ పరాఖ్ కూడా ఎక్కువసేపు నిలవకపోవడంతో ఐదు ఓవర్లకే ఢిల్లీ 33 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయి తీవ్ర ఒత్తిడిలో పడింది. ఈ దశలో కెప్టెన్ అక్షర్ పటేల్ క్రీజులోకి వచ్చి మ్యాచ్‌ను పూర్తిగా మార్చేశాడు. మొదట ట్రిస్టన్ స్టబ్స్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టిన అక్షర్, ఆ తర్వాత డేవిడ్ మిల్లర్‌తో కలిసి పంజాబ్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఇద్దరూ వేగంగా పరుగులు సాధిస్తూ మ్యాచ్‌ను ఢిల్లీ వైపు తిప్పేశారు. ఒక దశలో భారీ ఓటమి తప్పదను కున్న ఢిల్లీకి అక్షర్-మిల్లర్ భాగస్వామ్యంతో మళ్లీ రేసులోకి వచ్చింది. అక్షర్ ఔట్ అయిన తర్వాత కూడా మిల్లర్ దూకుడు తగ్గలేదు. వరుస బౌండరీలు, సిక్సర్లతో మ్యాచ్‌ను పూర్తిగా ఢిల్లీ ఆధీనంలోకి తీసుకొచ్చాడు. చివర్లో అశుతోష్ శర్మ ఫినిషింగ్ టచ్ ఇవ్వడంతో ఢిల్లీ విజయాన్ని ఖాయం చేసింది. అయితే ఈ మ్యాచ్‌లో అసలు టర్నింగ్ పాయింట్ మిడిల్ ఓవర్లే అయ్యాయి. 9వ ఓవర్‌లో వికెట్ తీసిన పంజాబ్ బౌలర్లు, 14వ ఓవర్ వరకు మరో



వికెట్ పడగొట్టలేకపోయారు. ఈ ఐదు ఓవర్లలో ఢిల్లీ బ్యాటర్లు పూర్తిగా ఆధిపత్యం చెలాయించడంతో మ్యాచ్ పంజాబ్ చేతుల్లో నుంచి జారిపోయింది. బౌలింగ్‌లో అర్షదీప్ సింగ్ మాత్రమే కాస్త ప్రభావం చూపించాడు.
నాలుగు ఓవర్లలో కేవలం 21 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. అయితే మిగతా బౌలర్లు భారీగా పరుగులు సమర్పించు కున్నారు. యశ్ ఠాకూర్ నాలుగు ఓవర్లలో 55 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీసుకోగా, యాన్సెన్ 45 పరుగులు ఇచ్చాడు. బెన్ ద్వార్షుయిస్ కూడా నాలుగు ఓవర్లలో 51 పరుగులు సమర్పించుకోవడం పంజాబ్‌కు భారీ నష్టం కలిగించింది. ముఖ్యంగా కీలక సమయంలో బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్ కోల్పోవడం, మిడిల్ ఓవర్లలో ఒత్తిడి సృష్టించలేకపోవడం పంజాబ్ ఓటమికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

## సవాల్ విసిరి చతికిలబడిన పాకిస్థాన్.. తొలి విజయంతో చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్..!

సొంతగడ్డపై తామెంత ప్రమాదకరమో బంగ్లాదేశ్ జట్టు మరోసారి నిరూపించింది. తొలి టెస్టులో పాకిస్థాన్ బ్యాటర్లను వణకిస్తూ భారీ విజయాన్నందుకుంది. 'దమ్ముంటే మా ముందు దమ్ముంటే మా ముందు 70 ఓవర్లలో 260పైగా లక్ష్యాన్ని నిర్దేశించండి' అని సవాల్ విసిరిన సల్మాన్ అఘాతల పొగరను అణచి వేస్తూ రెండు టెస్టుల సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లింది. మొదటి ఇన్నింగ్స్‌లో కాస్తో కూస్తో పోరాడిన పాక్.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కుప్పకూలింది. నహిద్ రానా (5-40) బంతితో చెలరేగిన వేళ బంగ్లా 104 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా స్వదేశంలో పాక్‌పై బంగ్లాదేశ్ మొదటి విజయంతో చరిత్ర సృష్టించింది. ఢాకా టెస్టులో ఆతిథ్య బంగ్లాదేశ్ ధాటికి పాకిస్థాన్ నిలువలేకపోయింది. 268 పరుగుల స్వల్ప ఛేదనలో బ్యాటర్ల వైఫల్యంతో పాక్ కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్‌లో నహిద్ రానా(5-40) ఐదు వికెట్లతో బంగ్లాదేశ్ విజయంలో కీలకమయ్యాడు. మొదటి ఇన్నింగ్స్‌లో పట్టుదలగా ఆడిన పాక్ ఆటగాళ్లు ఏమోందో ఏమో రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం తేలిపోయారు.
టాపార్డర్, మిడిలార్డర్ విఫలమైన చోట అబ్దుల్లా ఫజల్(66) ఒక్కడే అర్ధ శతకంతో పోరాడాడు.



కానీ, నహిద్ సంచలన స్పెల్‌తో పాక్ పతనాన్ని శాసించాడు. తొలి ఇన్నింగ్స్ శతకంతో.. రెండో ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీతో మెరిసిన బంగ్లా కెప్టెన్ శాంటో ' ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు. శాంటో సెంచరీ..తొలి ఇన్నింగ్స్‌లో పాక్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న నజ్ముల్ హుసేన్ శాంటో(103) సెంచరీతో కదం తొక్కాడు. సీనియర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీం(71) మెరుపులతో బంగ్లాదేశ్ భారీ స్కోర్ దిశగా సాగింది. కానీ, మొహమ్మద్ అబ్బాస్(92-5) ఐదు వికెట్లు తీసి బంగ్లాను 413కే పరిమితం చేశాడు. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన పాక్ కూడా దీటుగానే బదులిచ్చింది. ఓపెనర్ అజాన్ అవైస్(103), అబ్దుల్లా ఫజల్(87), సల్మాన్ అఘా(58), మహమ్మద్ రిజ్వాన్(59)లు అర్ధ శతకాతో రాణించినా.. మెహిదీ హసన్ మిరాజ్(5-102) ధాటికి 386కే ఆలౌటయ్యింది.

## రసవత్తరంగా ప్లేఆఫ్స్ రేసు- ఆ 3 జట్లకు 80 శాతం ఛాన్స్..!

ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్ 2026) ప్లేఆఫ్ దశకు చేరుకుంటోంది. లీగ్ దశలో మ్యాచ్ లు దాదాపు చివరి దశకు చేరుకుంటుండటంతో ఇక ప్లేఆఫ్స్ కు చేరేదెవరన్న ఉత్కంఠ పెరుగుతోంది. అదే సమయంలో ఇప్పటివరకూ ఆడిన మ్యాచ్ లలో ఆయా జట్లు సాధించిన పాయింట్లు, ఇక మిగిలిన మ్యాచ్ ల్లో గెలిస్తే ఏమవుతుంది, ఓడితే ఏమవుతుందన్న లెక్కలు ఫ్యాన్స్ ను కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్లేఆఫ్స్ రేసుకు అర్హత సాధించే అవకాశం ఉన్న మూడు కీలక జట్లు, నాలుగో బెర్త్ పై అంచనాల్ని ఓసారి చూసేద్దాం..
ఐపీఎల్ ప్లేఆఫ్స్ రేసురేసు మరింత రసవత్తరంగా మారబోతోంది. రెండు వారాల్లో గ్రూప్ దశ ముగుస్తున్నా ఇంకా ఏ జట్టూ ప్లేఆఫ్స్ కు అధికారికంగా ఇంకా అర్హత సాధించలేదు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ జట్లు 11 మ్యాచ్‌లలో 14 పాయింట్లతో సమానంగా ఉన్నాయి. నిన్న ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఓటమి పాలైన పంజాబ్ కింగ్స్.. ఇప్పుడు 11 మ్యాచ్‌లలో 13 పాయింట్లతో వెనుకబడింది. చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్



(రెండూ 11 మ్యాచ్‌లలో 12 పాయింట్లతో) వరుసగా ఐదు, ఆరో స్థానాల్లో ఉన్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ (12 మ్యాచ్‌లలో 10 పాయింట్లు), కోల్‌కతా నైట్ రైడర్స్ (10 మ్యాచ్‌లలో 9 పాయింట్లు) కు కూడా అవకాశం ఉంది.
2022లో ఐపీఎల్ 10-జట్ల టోర్నమెంట్‌గా మారాక ప్లేఆఫ్‌లకు అర్హత సాధించడానికి 16 పాయింట్లను సాధారణంగా కీలకమైన సంఖ్యగా పరిగణిస్తున్నారు. ఐపీఎల్ అధికారిక ప్రసారకర్తల ప్రకారం నిన్న మ్యాచ్ తర్వాత 2026లో అర్హత సాధించడానికి గుజరాత్, ఆర్సీబీ, సన్ రైజర్స్ కు 80 శాతం అవకాశం ఉంది. తదుపరి దశకు వెళ్లేందుకు పంజాబ్ కింగ్స్ (62.5 శాతం), సీఎస్కే (42.7 శాతం), ఆర్ఆర్ (41.8 శాతం) ఫేవరెట్లుగా ఉన్నాయి.

## ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్ సినారియో.. టాప్‌లో గుజరాత్, ఆర్సీబీ..!

ఐపీఎల్ 2026 లీగ్ దశ ముగింపుకు వస్తున్నా ప్లే ఆఫ్స్ రేసు ఉత్కంఠగా సాగుతోంది. ఇప్పటివరకు 55 మ్యాచ్‌లు ముగిసినా ఏ జట్టు కూడా అధికారికంగా క్వాలిఫై కాలేదు. అయితే గణాంకాల ప్రకారం గుజరాత్ టైటాన్స్ (80.2%), ఆర్సీబీ (80.1%), సన్ రైజర్స్ (80%) ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. నాలుగో స్థానం కోసం పంజాబ్ కింగ్స్, సీఎస్కే, రాజస్థాన్ రాయల్స్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. లక్నో, ముంబై ఇప్పటికే నిష్క్రమించాయి. కేకేఆర్, ఢిల్లీ క్యాపిటల్స్ ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఐపీఎల్ 2026 తుది అంకానికి చేరుకుంది. లీగ్ స్టేజ్ మ్యాచ్‌లు ముగింపుకు వచ్చాయి. ఇప్పటికే 55 మ్యాచ్‌లు ముగిశాయి. మరో 15 మ్యాచ్‌లతో లీగ్ స్టేజ్ ముగిసిపోతుంది. అయితే ఇప్పటికీ ఒక్క జట్టు కూడా అధికారికంగా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించలేదు. కానీ పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగున ఉన్న లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ మాత్రం ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించాయి. ఈ నేపథ్యంలో ఐపీఎల్ ప్రకారం మిగతా 8 జట్లలో ఏయే జట్టు



ప్లే ఆఫ్స్ చేరే అవకాశం ఉందో ఇప్పుడు చూద్దాం.. ఆర్సీబీ, ఎస్ఆర్‌హెచ్, గుజరాత్ 14 పాయింట్ల చొప్పున సాధించి టేబుల్‌లో తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. కానీ ఐపీఎల్ ప్రకారం ప్లే ఆఫ్స్ అవకాశాల పరంగా చూస్తే.. గుజరాత్ టైటాన్స్ ముందంజలో ఉంది. ఆ జట్టు టాప్-4లో నిలిచేందుకు 80.2% అవకాశం ఉంది. టేబుల్ టాపర్ ఆర్సీబీ ప్లే ఆఫ్స్ చేరేందుకు 80.1% అవకాశం ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ 80% అవకాశాలతో ఈ జాబితాలో మూడో ప్లేసులో ఉంది. ఇక టాప్-4లో మిగతా ఒక్క ప్లేసు కోసం పంజాబ్ కింగ్స్, సీఎస్కే, రాజస్థాన్ రాయల్స్ మధ్య తీవ్రపోటీ నెలకొంది. వరుసగా నాలుగో ఓటములు చవిచూసిన పంజాబ్ కింగ్స్.. 62.5% అవకాశాలతో నాలుగో ప్లేసులో ఉంది. సీఎస్కే 42.7%, రాజస్థాన్ రాయల్స్ 41.8% కూడా కాస్త మెరుగైన అవకాశాలు కలిగి ఉన్నాయి. అధికారికంగా టోర్నీ నుంచి నిష్క్రమించనప్పటికీ కేకేఆర్, డీసీ ప్లే ఆఫ్స్ చేరడం దాదాపు అసాధ్యం. కేకేఆర్ ప్లే ఆఫ్స్ చేరందుకు 11.6% అవకాశం ఉండగా, డీసీకి ఇది 1.2%గా ఉంది. ఐపీఎల్ 2026 లీగ్ దశ ముగింపుకు వస్తున్నా ప్లే ఆఫ్స్ రేసు ఉత్కంఠగా సాగుతోంది. ఇప్పటివరకు 55 మ్యాచ్‌లు ముగిసినా ఏ జట్టు కూడా అధికారికంగా క్వాలిఫై కాలేదు. అయితే గణాంకాల ప్రకారం గుజరాత్ టైటాన్స్ (80.2%), ఆర్సీబీ (80.1%), సన్ రైజర్స్ (80%) ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. నాలుగో స్థానం కోసం పంజాబ్ కింగ్స్, సీఎస్కే, రాజస్థాన్ రాయల్స్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. లక్నో, ముంబై ఇప్పటికే నిష్క్రమించాయి. కేకేఆర్, ఢిల్లీ క్యాపిటల్స్ ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. మరి వీటిలో ఏ జట్లు ప్లే ఆఫ్స్ చేరతాయనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే. లీగ్ స్టేజ్ ముగిసే సరికి టాప్-4లో నిలిచిన జట్లు నేరుగా ప్లే ఆఫ్స్ చేరుకుంటాయి. అందులో టాప్-2 జట్ల మధ్య క్వాలిఫయర్ 1 జరుగుతుంది. ఈ జట్లు ఫైనల్ చేరేందుకు రెండు అవకాశాలు ఉంటాయి. మూడు, నాలుగో ప్లేసులో ఉన్న జట్లు టైటిల్ సాధించాలంటే వరుసగా మూడు మ్యాచ్‌లలో గెలవాల్సి ఉంటుంది.

# ప్లే ఆఫ్స్ ముంగింట్లో పల్టీలు

ఐపీఎల్ లో పంజాబ్ కింగ్స్ మరో పరాజయాన్ని చవి చూసింది. సోమవారం రాత్రి ధర్మశాలలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ కేపిటల్స్ మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. పంజాబ్‌కు ఇది వరుసగా నాలుగో ఓటమి. ప్లేఆఫ్స్ సమీపించిన ప్రస్తుత పరిస్థితుల్లో ఆ జట్టు వరుసగా నాలుగు మ్యాచ్ లల్లో ఓడిపోవడం అంటే మాటలు కాదు. ఈ ఓటమి దెబ్బకు పాయింట్ల పట్టికలో నాలుగో స్థానానికి దిగజారింది. టాస్ గెలిచిన ఢిల్లీ మొదట బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. ప్రియాంశ్ ఆర్య (33 బంతుల్లో ఆరు సిక్సర్లు, రెండు ఫోర్లతో 56), శ్రేయస్ అయ్యర్ (36 బంతుల్లో మూడు సిక్సర్లు, అయిదు ఫోర్లతో 59 నాటౌట్) అర్ధ సెంచరీలతో రాణించారు. ప్రభ్‌సిమ్రన్ సింగ్ 18 పరుగులే చేసి మరోసారి నిరాశపరిచాడు. 211 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ ఆరంభంలోనే తడబడింది. కేఎల్ రాహుల్, అభిషేక్ పోరెల్‌తో పాటు సాహిల్ పారాఖ్, ట్రిస్టన్ స్టబ్స్ కూడా తక్కువ స్కోర్లకే అవుటయ్యారు. క్లిష్ట పరిస్థితుల్లో అక్షర్ పటేల్ 30 బంతుల్లో 56 పరుగులతో జట్టును నిలబెట్టాడు. అనంతరం డేవిడ్ మిల్లర్ కేవలం 28 బంతుల్లో 51 పరుగులు చేసి 4 సిక్సర్లతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.
మిల్లర్ తర్వాత ఆశుతోష్ శర్మ 10 బంతుల్లో 24, మాధవ్ తివారీ 8 బంతుల్లో 18, అకిబ్ 2 బంతుల్లో 10 పరుగులు చేసి ఢిల్లీకి చివరి ఓవర్‌లో విజయాన్ని అందించారు. ఈ ఓటమితో పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్ ప్రయాణం ఆందోళనకరంగా మారింది. సీజన్ ఆరంభంలో అద్భుతమైన ప్రదర్శనతో తిరుగులేని శక్తిగా కనిపించిన ఈ జట్టు



ఇప్పుడు వరుస ఓటములతో సతమతమవుతోంది. తొలి ఏడు మ్యాచ్‌లలో 13 పాయింట్లు సాధించి పటిష్టంగా నిలిచిన పంజాబ్, ఆ తర్వాత నాలుగు మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. ఈ ప్రతికూల ఫలితాలపై కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గెలవడానికి 210 పరుగులు సరిపోతాయని, ఇంత భారీ స్కోర్ ను కూడా కాపాడుకోలేకపోవడం నిరాశకు గురి చేసిందనీ అన్నాడు. ఇంకో 30 పరుగుల ఎక్కువగా చేసి ఉండొచ్చని పేర్కొన్నాడు. యుజ్వేంద్ర చాహల్ జట్టులో ఉన్నా, అతనికి ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయించలేదు. ఈ నిర్ణయంపై కెప్టెన్ అయ్యర్ స్పందించాడు. బంతి సీమ్ అవుతోండటం, పేస్ బౌలర్లకు అనుకూలంగా ఉండటంతో యుజ్వేంద్ర చాహల్ కు బౌలింగ్ ఇవ్వలేదని వివరించాడు. పేస్ బౌలర్లు సరైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేసి ఉంటే వికెట్లు తీయగలిగేవారుని, వారి వైఫల్యం కారణంగానే మ్యాచ్ ఓడిపోయామని తేల్చి చెప్పాడు అయ్యర్. పేసర్ల ప్రదర్శనపై తీవ్ర నిరాశ వ్యక్తం చేశాడు.

## 'శ్రేయస్ అయ్యర్ ఏంటిది.. ఇదేనా కెప్టెన్సీ' చాహల్‌కు బౌలింగ్ ఇవ్వకపోవడంపై ట్రోల్స్

ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభంలో అజేయంగా నిలిచిన పంజాబ్ కింగ్స్, ఇప్పుడు వరుసగా నాలుగో ఓటమితో ఇబ్బందుల్లో పడింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 210 పరుగులు చేసినప్పటికీ కాపాడుకోలేక పోయింది. ఈ మ్యాచులో స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌కు ఒక్క ఓవర్ కూడా ఇవ్వకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ధర్మశాల పిచ్‌పై స్పిన్నర్లకు మంచి రికార్డు ఉన్నా చాహల్‌ను వాడకపోవడంపై మాజీ క్రికెటర్లు.. పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఐపీఎల్ 2025లో అద్భుత ప్రదర్శనతో ఫైనల్ చేరి, చివరి మెట్టుపై బోల్తా పడ్డ పంజాబ్ కింగ్స్ .. ఐపీఎల్ 2026లోనూ మంచి ఆరంభం అందుకుంది. తొలి అర్ధభాగంలో ఒక్కటంటే ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. తొలి ఏడు మ్యాచ్‌లలో ఆరు విజయాలు సాధించింది. మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. దీంతో ఏడు మ్యాచ్‌లు ముగిసే సరికి 13 పాయింట్లతో టాప్ ప్లేసులో ఉంది. కానీ ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. అప్పటి నుంచి ఇప్పటివరకు మరో నాలుగు మ్యాచ్‌లు ఆడిన ఆ జట్టు.. ఒక్క మ్యాచ్‌లో కూడా గెలుపు రుచి చూడలేకపోయింది. సోమవారం ఢిల్లీ



క్యాపిటల్స్ చేతిలోనూ పరాజయం పాలైంది. ముఖ్యంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో స్టార్ స్పిన్నర్యుజ్వేంద్ర చాహల్‌కు పంజాబ్ కింగ్స్ బౌలింగ్ ఇవ్వకపోవడంపై ఆ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై విమర్శలు వచ్చాయి. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌కు బౌలింగ్ ఇవ్వకపోవడం ఏంటనే ప్రశ్నలు ఎదురయ్యాయి. అతడు బౌలింగ్ చేసి ఉంటే.. కచ్చితంగా ప్రభావం చూపేవాడని ఫ్యాన్స్ కామెంట్ల రూపంలో తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. "ధర్మశాలలో ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ జట్లు స్పిన్నర్లను వాడుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. 2023 నుంచి ఈ గ్రౌండ్‌పై పేసర్ల కంటే కూడా స్పిన్నర్లకే మంచి ఎకానమీ ఉందని గణాంకాలు చెబుతున్నాయి.

## మాధవ్ తివారీ 100% ఆల్‌రౌండర్.. ఢిల్లీ గెలుపులో కీ రోల్!



22 సంవత్సరాల మాధవ్ తివారీ ఐపీఎల్ 2026లో తాను ఆడిన తొలి మ్యాచ్‌లోనే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సొంతం చేసుకున్నాడు. 2025 సంవత్సరంలో ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన మాధవ్ తివారీ ఆ ఏడాది కేవలం ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడాడు. ఈ ఏడాది కూడా ఇప్పుడు ఒకే ఒక్క మ్యాచ్‌లో అవకాశం రాగా.. సద్వినియోగం చేసుకున్నాడు. పంజాబ్‌పై బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ రాణించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. పంజాబ్ కింగ్స్‌పై ఢిల్లీ విజయం ఏ ఒక్క ఆటగాడికో సొంతం కాదు. బౌలర్ల నుంచి బ్యాటర్ల వరకూ అందరూ సమష్టిగా రాణిస్తేనే ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది, ఐపీఎల్ 2026 ఎలిమినేషన్ నుంచి తప్పించుకుంది. ఈ మ్యాచ్‌లో అక్షర్ పటేల్, డేవిడ్ మిల్లర్‌లానే మరో ఆటగాడు కూడా మెరిశాడు. అతను బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ రాణించి 100 శాతం ఆల్‌రౌండర్ అనిపించుకున్నాడు.
ఢిల్లీ క్యాపిటల్స్ పేస్ ఆల్‌రౌండర్ మాధవ్ తివారీ తన బౌలింగ్, బ్యాటింగ్‌తో ఆకట్టుకుని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఐపీఎల్ 2026లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సొంతం చేసుకోవడం విశేషం. తొలుత బౌలింగ్‌లో ప్రియాన్ష ఆర్య, కూపర్ కాన్‌లీ వంటి డేంజరస్ బ్యాటర్ల వికెట్లు తీసుకోవడమే కాకుండా.. క్యాచ్‌ను కూడా పట్టుకున్నాడు.


## కలల కప్ కోసం పకడ్బందీగా.. ఆల్‌రౌండర్లతో సఫారీ స్క్వాడ్..!

మహిళల టీ20 ప్రపంచకప్ సమీపిస్తుండడంతో దక్షిణాఫ్రికా బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. గత సీజన్‌లో రన్నరప్‌తోనే సరిపెట్టుకున్నా.. ఈసారి టైటిల్ లక్ష్యంగా మంగళవారం లారా వొల్వార్డ్ కెప్టెన్‌గా పటిష్టమైన బృందాన్ని ఎంపిక చేసింది. పొట్టి ఫార్మాట్‌లో రాణిస్తున్న15 మందికి చోటు దక్కగా.. వీరిలో సీనియర్ పేసర్ షబ్నిం ఇస్మాయిల్ కూడా ఉంది. వరల్డ్‌కప్ కోసం వీడ్కోలు వెనక్కి తీసుకున్న ఆమె మెగా ఈవెంట్‌లో సఫారీ పేస్ దళాన్ని నడిపించనుంది. అందని ద్రాక్షలా ఊరిస్తున్న ఐసీసీ ట్రోఫీని పట్టేసేందుకు దక్షిణాఫ్రికా సిద్ధమవుతోంది. నిరుడు భారత



గడ్డపై వన్డే ప్రపంచకప్‌లో అదిరే ఆటతో ఫైనల్ చేరినా.. అనూహ్యంగా తడబడిన సఫారీ సైన్యం.. ఈసారి టైటిల్ లక్ష్యంగా స్క్వాడ్‌ను ఎంపిక చేసింది. అనుభవజ్ఞురాలైన లారా వొల్వార్డ్ కెప్టెన్సీలో పొట్టి ప్రపంచకప్‌ను తన్నుకుపోవడానికి వస్తోంది. వన్డే ప్రపంచకప్ ఆడిన చాలామందికి పొట్టి కప్ ఆడబోతున్నారు. కానీ, గత సీజన్‌లో సఫారీ టీమ్ ఫైనల్ చేరడంలో కీలకమైన అనెకే బాష్ మాత్రం ఈ ఎడిషన్‌కు ఎంపికవ్వలేదు. టాపార్డర్ బ్యాటర్లుగా తంజిమ్ బ్రిట్స్, డెర్క్‌సెన్, సునే లుస్ ఎంపికవ్వగా.. ఆల్‌రౌండర్లుగా మరినే కాప్, డీక్లెర్క్, చోలే ట్రయాన్‌లు చోటు సంపాదించారు. అండర్-19 కెప్టెన్ కైలా రెయ్‌న్కే తొలిసారి జాతీయ జట్టుకు ఆడనుండగా.. మూడేళ్ల క్రితం చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన షబ్నిం ఇస్మాయిల్ యూటర్న్ తీసుకోవడంతో స్క్వాడ్‌లోకి వచ్చింది. ఇంగ్లండ్ వేదికగా జరిగే పొట్టి సంగ్రామంలో తను మరినే కాప్, డానే వాన్ నీకెర్క్, ఖాకతో కలిసి కొత్త బంతిని పంచుకోనుంది. దక్షిణాఫ్రికా ప్రపంచకప్ స్క్వాడ్ : లారా వొల్వార్డ్(కెప్టెన్), తంజిమ్ బ్రిట్స్, నడినే డీక్లెర్క్, అనెరీ డెర్క్‌సెన్, సినాలో జఫ్తా(వికెట్ కీపర్), మరినే కాప్, సునే లుస్, కరాబో మెసో(వికెట్ కీపర్), నొనుకులులెకో మలబా, కైలా రెయ్‌నకే, తుమి సెఖునే, చొలే ట్రయాన్, డాన్ వాన్ నీకెర్క్, షబ్నిం ఇస్మాయిల్,
అయబొంగ ఖాకా.

# పెళ్లి తర్వాత మరింత అందంగా మెహ్రీన్.. రాయల్ లుక్‌తో సోషల్ మీడియాలో సందడి





టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మెహ్రీన్ పీర్జాదా ఇప్పుడు కొత్త జీవితాన్ని ఆస్వాదిస్తోంది. ఇటీవల అర్ష్ ఔలఖ్‌ను వివాహం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ, తాజాగా తన వివాహ వేడుక అనంతరం జరిగిన ప్రత్యేక వేడుకకు సంబంధించిన ఫోటోలను అభిమానులతో పంచుకుంది. ఈ చిత్రాల్లో మెహ్రీన్ కనిపించిన తీరు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్‌గా మారింది."నక్షత్రాల్లో రాసిన రాత్రి" అంటూ మెహ్రీన్ తన భర్త అర్ష్‌తో కలిసి దిగిన ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోల్లో ఆమె ధరించిన ప్రత్యేకమైన దుస్తులు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. షాంపేన్ రంగులో రూపొందించిన ప్రత్యేక లెహంగా, దానిపై చేసిన నాజూకైన చేతిపని ఎంబ్రాయిడరీ ఆమెకు మరింత రాయల్ లుక్‌ను తీసుకొచ్చాయి. ఈ ప్రత్యేక దుస్తులను ప్రముఖ పాకిస్థానీ డిజైనర్ రూపొందించినట్లు సమాచారం. లెహంగా పైభాగంలో జాకెట్ తరహాలో రూపొందించిన కేప్, దానికి సరిపోయే ఆభరణాలు మెహ్రీన్‌ను నిజంగానే ఓ యువరాణిలా చూపించాయి. ఆమె ధరించిన నగలు, మేకప్, హెయిర్ స్టైల్ అన్నీ కలిపి ఒక రాజసమైన పెళ్లి వేడుకను గుర్తు చేస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని అందమైన ప్రాంతాల్లో ఏప్రిల్ 26న వీరి వివాహం అత్యంత వైభవంగా జరిగినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్నేహితుల సమక్షంలో జరిగిన ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు ఇప్పుడు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.సినిమాల విషయానికి వస్తే, నాని హీరోగా నటించిన 'కృష్ణగాడి వీర ప్రేమ గాథ' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన మెహ్రీన్, చాలా తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. 'మహానుభావుడు', 'రాజా ది గ్రేట్', 'ఎఫ్ 2' వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించింది. ముఖ్యంగా "హనీ ఈజ్ బెస్ట్" అనే డైలాగ్‌తో ఆమెకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది.

# హీరోయిన్ దాంపత్య జీవితంలో చీలికలు .. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విడాకుల ప్రచారం



బాలీవుడ్ టెలివిజన్ రంగంలో స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకున్న మౌనీ రాయ్ గత కొన్నేళ్లుగా సినీ రంగంలోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. టెలివిజన్ సీరియల్స్‌తో కెరీర్ ప్రారంభించిన ఆమె, తర్వాత పలు హిందీ చిత్రాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా 'గోల్డ్', 'బ్రహ్మాస్త్ర', 'రోమియో అక్బర్ వాల్టర్' చిత్రాలతో మంచి గుర్తింపు దక్కించుకుంది. అయితే ప్రస్తుతం మౌనీ రాయ్ వ్యక్తిగత జీవితం మళ్లీ వార్తల్లో నిలిచింది. ఆమె తన భర్త సూరజ్ నంబియార్‌తో విడాకులు తీసుకోబోతున్నారనే ప్రచారం ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వేగంగా వ్యాపిస్తోంది.మౌనీ రాయ్, సూరజ్ నంబియార్‌లు కొంతకాలం ప్రేమలో ఉన్న తర్వాత 2022 జనవరి 27న గోవాలో అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్నారు. బెంగాలీ, మలయాళ సంప్రదాయాల ప్రకారం జరిగిన ఈ పెళ్లి అప్పట్లో భారీ చర్చకు దారితీసింది. సినీ ప్రముఖులు, సన్నిహితుల సమక్షంలో జరిగిన ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు అప్పట్లో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఇటీవల మౌనీ రాయ్, సూరజ్ నంబియార్ ఇద్దరూ సామాజిక మాధ్యమాల్లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసినట్లు నెటిజన్లు గుర్తించారు. అంతేకాదు, తమ పెళ్లికి సంబంధించిన ఫోటోలను కూడా ఖాతాల నుంచి తొలగించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.సాధారణంగా సినీ ప్రముఖుల వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన చిన్న మార్పులే పెద్ద చర్చలకు దారి తీస్తుంటాయి. ఈ నేపథ్యంలో మౌనీ చేసిన ఈ పని అభిమానుల్లో అనుమానాలకు కారణమయ్యాయి. సామాజిక మాధ్యమాల్లో ఈ అంశంపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. "అధికారిక ప్రకటన వచ్చే వరకు నమ్మలేం" అని కొందరు వ్యాఖ్యానిస్తుండగా, "ఇద్దరి మధ్య నిజంగానే ఏదో సమస్య ఉన్నట్టే కనిపిస్తోంది" అంటూ మరికొందరు చర్చిస్తున్నారు. మౌనీ రాయ్ తరచూ తన భర్తతో కలిసి ఉన్న ఫోటోలు, వీడియోలు పంచుకునేది.

# భర్తను అన్‌ఫాలో చేసిన 'విశ్వంభర' నటి.. ఇన్‌స్టాలో ఫొటోలు డిలీట్.. ఆ రూమర్స్ నిజమేనా?





'నాగిని' సీరియల్ తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన బాలీవుడ్ నటి మౌనీ రాయ్.. ప్రస్తుతం 'విశ్వంభర' చిత్రంలో మెగాస్టార్ చిరంజీవితో కలిసి ఓ స్పెషల్ సాంగ్ చేస్తోంది. అయితే మౌనీ తన భర్త సూరజ్ నంబియార్‌తో విడిపోతున్నట్లు రూమర్స్ వినిపిస్తున్నాయి. వీరిద్దరూ ఒకరినొకరు ఇన్స్టాగ్రామ్‌లో అన్‌ఫాలో చేసుకోవడమే కాకుండా, పెళ్లి ఫోటోలను కూడా తొలగించడంతో ఈ పుకార్లు ఊపందుకున్నాయి. మౌనీ బెస్ట్ ఫ్రెండ్ దిశా పటానీ కూడా సూరజ్‌ను అన్‌ఫాలో చేయడం గమనార్హం.బాలీవుడ్ నటి మౌనీ రాయ్ 'నాగిని' వంటి డబ్బింగ్ సీరియల్ తో తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. 'కేజీఎఫ్ చాప్టర్ 1' సినిమాలో ఐటెమ్ సాంగ్ చేసిన ఈ బ్యూటీ.. 'బ్రహ్మాస్త్ర' మూవీ నెగెటివ్ క్యారక్టర్ లో అలరించింది. ప్రస్తుతం 'విశ్వంభర' సినిమాలో మెగాస్టార్ చిరంజీవితో కలిసి నటిస్తోంది. అయితే మౌనీరాయ్ గత కొన్ని రోజులుగా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలతో వార్తల్లో నిలుస్తోంది. ఆమె తన భర్తతో విడిపోతున్నట్లు నెట్టింట ప్రచారం జరుగుతోంది. దీనికి బలం చేకూర్చేలా తాజాగా ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది.మౌనీ రాయ్ 2022 జనవరిలో తన ప్రియుడు సూరజ్ నంబియార్‌ను వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీ.. రెగ్యులర్ గా తన పర్సనల్ విషయాలను, భర్తతో కలిసి దిగిన ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. అయితే ఆమె కొన్నాళ్లుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు సూరజ్ నంబియార్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో వీరి పెళ్లి ఫోటోలు కనిపించడం లేదు. ఇన్‌స్టాలో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో మౌనీ – సూరజ్ విడిపోతున్నారనే ప్రచారం ఊపందుకుంది. ఇద్దరి మధ్య అసలు ఏం జరిగిందని నెటిజన్లు ఆరాలు తీస్తున్నారు. ఇరువురు ఈ రూమర్స్‌ను ఖండించకపోవడం హాట్ టాపిక్ గా మారింది.

'కల్కి' హీరోయిన్ దిశా పటానీ, మౌనీ రాయ్ బెస్ట్ ఫ్రెండ్స్ అనే సంగతి అందరికీ తెలిసిందే. ఇప్పుడు దిశా కూడా సూరజ్ నంబియార్ ని ఇన్‌స్టాగ్రామ్ లో అన్‌ఫాలో చేసినట్లు తెలుస్తోంది. బిజినెస్ మ్యాన్ అయిన సూరజ్ తో మోనీకి 2019లో పరిచయం ఏర్పడింది. మూడేళ్లు డేటింగ్ చేసిన తర్వాత, 2022 జనవరిలో వివాహం చేసుకున్నారు. నాలుగేళ్లకే వాళ్లిద్దరూ సపరేట్ అవుతున్నారనే పుకార్లు పుట్టుకొస్తున్నాయి. మరి వీటిపై మౌనీ – సూరజ్ స్పందిస్తారేమో చూడాలి.

ఇక సినిమాల విషయానికొస్తే.. మౌనీరాయ్ 'విశ్వంభర'లో ఓ స్పెషల్ సాంగ్ లో ఆడిపాడింది. చిరంజీవి హీరోగా మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. 'ఖైదీ' సినిమాలోని 'రగులుతోంది మొగలిపొద' పాట రీమేక్‌కు చిరు – మౌనీరాయ్ కలిసి డ్యాన్స్ చేసినట్లు సమాచారం. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ఖరారు చేయనున్నారు.

# న్యాయం కోసం ఇద్దరు మహిళల పోరాటం.. జ్యోతిక, సోనాక్షిల 'సిస్టమ్' ట్రైలర్ చూశారా!




వెండితెరపై వైవిధ్యమైన పాత్రలతో మెప్పించే సీనియర్ నటి జ్యోతిక, బాలీవుడ్ భామ సోనాక్షీ సిన్హా కలిసి నటిస్తున్న తాజా మూవీ 'సిస్టమ్' నేరుగా ఓటీటీ వేదికగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ ఓటీటీ సంస్థ 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో మే 22 నుంచి ఈ సినిమా తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్ర యూనిట్.ఈ ట్రైలర్ చూస్తుంటే.. సమాజంలోని రెండు వేర్వేరు ధృవాలకు చెందిన మహిళలు న్యాయం కోసం ఏకమైతే ఎలా ఉంటుందనేదే ఈ చిత్ర ప్రధానాంశం. నేహా రాజవంశ్ (సోనాక్షీ సిన్హా) వ్యవస్థలోని లోపాలను ఎండగట్టే ధైర్యవంతురాలైన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కనిపించనుంది. సారిక (జ్యోతిక) సామాన్య జీవితం గడిపే ఓ స్టెనోగ్రాఫర్‌గా, తనదైన శైలిలో న్యాయం కోసం పోరాడే పాత్రలో జ్యోతిక పరకాయ ప్రవేశం చేశారు. అన్యాయంపై ఆశయం సాధించిన విజయమే ఈ 'సిస్టమ్'. అధికారం, వ్యవస్థలోని లోతుపాతుల చుట్టూ తిరిగే ఈ కథలో ప్రముఖ దర్శకుడు అశుతోష్ గోవారికర్, గౌరవ్ పాండే కీలక పాత్రలు పోషించారు. విభిన్నమైన కథాంశాలను తెరకెక్కించడంలో దర్శకత్వం వహించారు.


# ముగిసిన సమ్మర్ హాలీడేస్.. నేటి నుండి 'వారణాసి' కొత్త షెడ్యూల్ ప్రారంభం




ప్రపంచ సినీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' ఇప్పుడు మరో కీలక దశలోకి అడుగుపెట్టింది. స్టార్ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కొత్త షెడ్యూల్ నేటి నుంచి ప్రారంభమవుతోంది. కొద్దిరోజుల విరామం తర్వాత మళ్లీ షూటింగ్ మొదలవుతుండటంతో అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా రూపొందించిన భారీ సెట్లలో ఈ తాజా షెడ్యూల్ చిత్రీకరణ జరగనుంది. ఇందులో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా సహా ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కించేందుకు చిత్ర బృందం సిద్ధమైంది. ఈ షెడ్యూల్ పూర్తయ్యాక సినిమా యూనిట్ విదేశీ లొకేషన్లకు వెళ్లనున్నట్లు సమాచారం. ముఖ్యంగా కెన్యా, యూరప్‌తో పాటు మరికొన్ని అరుదైన ప్రదేశాల్లో చిత్రీకరణ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.వీశీజఅవం

ఈ సినిమాను కేవలం ఇండియన్ మూవీగా కాకుండా అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలని రాజమౌళి ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నారు. ఇటీవల మెక్సికోలో జరిగిన ఓ ఇంటర్నేషనల్ ఈవెంట్‌లో 'వారణాసి'ని పరిచయం చేసిన చిత్రబృందం.. త్వరలో ఫ్రాన్స్‌లో కూడా భారీ ప్రమోషన్స్ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం విజువల్స్ పరంగా హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండబోతుందనే టాక్ ఇప్పటికే ఇండస్ట్రీలో వినిపిస్తోంది. 'వారణాసి' కథ కూడా అత్యంత ఆసక్తికరంగా ఉండబోతున్నట్లు సమాచారం. రామాయణంలోని కొన్ని కీలక ఘట్టాలను ఆధారంగా తీసుకుని.. ప్రపంచాన్ని చుట్టే ఓ సాహసికుడి ప్రయాణంలా ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది.టైమ్ ట్రావెల్ ఎలిమెంట్స్‌తో సాగే ఈ కథ వారణాసి నుంచి మొదలై కెన్యా, అంటార్కిటికా వరకు విస్తరించనుందట. ముఖ్యంగా రామాయణ యుద్ధం నేపథ్యంతో రూపొందిస్తున్న 25 నిమిషాల భారీ యాక్షన్ ఎపిసోడ్ ఈ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యుద్ధ సన్నివేశం కోసం దాదాపు 60 రోజుల పాటు షూటింగ్ నిర్వహించినట్లు సమాచారం. ఈ చిత్రంలో మహేష్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో నటిస్తుండగా.. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే ప్రతినాయకుడి తెలుస్తోంది.

# బాక్సాఫీస్ వద్ద 'పెద్ది' జాతర షురూ...ట్రైలర్ వెనుక బుచ్చిబాబు ప్లాన్ ఇదేనా!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం ట్రైలర్ అప్‌డేట్ వచ్చేసింది. మే 18న ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 1960ల నాటి గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ స్పోర్ట్స్ డ్రామాలో చరణ్ పవర్‌ఫుల్ రగ్గడ్ లుక్‌లో కనిపించనున్నారు. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ట్రైలర్‌లో ఇతర కీలక పాత్రలను పరిచయం చేస్తూ కథాంశంపై స్పష్టత ఇవ్వనున్నారు.గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ రూరల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' సెట్స్ మీదికి వెళ్లినప్పటి నుంచీ విపరీతమైన హైప్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటివరకు చిత్ర యూనిట్ విడుదల చేసిన ఫస్ట్ లుక్స్, గ్లింప్స్, పాటలు, పహిల్వాన్ టీజర్ సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచేశాయి. సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతుండటంతో ప్రమోషన్ల జోరు పెంచిన మేకర్స్ సోమవారం అధికారికంగా ట్రైలర్ డేట్‌ను ప్రకటించారు. మే 18న 'పెద్ది' ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నారు. ఇప్పటివరకు కేవలం రామ్ చరణ్‌ను మాత్రమే చూపిస్తూ వచ్చిన బుచ్చిబాబు, ఈ ట్రైలర్‌లో సినిమా అసలు కథను, అలాగే మిగతా కీలక పాత్రలను పరిచయం చేయబోతున్నారు. ట్రైలర్‌లోనే అందరి పాత్రలపై స్పష్టత ఇవ్వాలనే ఉద్దేశంతోనే దర్శకుడు ఇప్పటివరకు మిగతా నటీనటుల లుక్స్‌ను దాచిపెట్టారనే టాక్ వినిపిస్తోంది.ట్రైలర్ అప్‌డేట్‌తో పాటు విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఇందులో రామ్ చరణ్ 1960ల కాలం నాటి గ్రామీణ యువకుడిలా, పూర్తి రగ్గడ్ లుక్‌లో రైల్వే ట్రాక్‌పై నడుస్తూ కనిపిస్తున్నారు. చరణ్ మేకోవర్ చూస్తుంటే బుచ్చిబాబు ఈ సినిమా కోసం ఎంతటి రీసెర్చ్ చేశారో అర్థమవుతోంది. ప్రతి చిన్న డీటైలింగ్ ఆ కాలాన్ని కళ్ళకు కట్టినట్లు చూపిస్తోంది. వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం జూన్ 4న గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది. ఓవర్సీస్ ప్రేక్షకులకు జూన్ 3 నుంచే ప్రీమియర్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, బొమన్ ఇరానీ, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ స్వరాలు ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలవనున్నాయి. ఇప్పటికే విడుదలైన వచ్చింది.

# టీవీకే కార్యకర్తలకు సీఎం విజయ్ స్ట్రాంగ్ వార్నింగ్.. బ్యానర్లు, ఫ్లెక్సీలు పెడితే కఠిన చర్యలు తప్పవు!



తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) శ్రేణులకు ఆ పార్టీ అధిష్టానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పార్టీని స్థాపించామని తెలిపిన టీవీకే, ప్రజలు ఇబ్బంది పడే పనులకు దూరంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి ఎన్. ఆనంద్ ఒక అధికారిక ప్రకటనను విడుదల చేశారు. నాయకుల పుట్టినరోజులు లేదా కుటుంబ వేడుకల సందర్భాల్లో వీధులు, బహిరంగ ప్రదేశాలు, జనసమూహం ఉన్న చోట లేదా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ఎలాంటి బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని పార్టీ కార్యకర్తలను ఆదేశించింది.అంతేగాకుండా.. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎలాంటి వేడుకలు జరపకూడదని, ఒకవేళ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజయ్ నిర్ణయించినట్లు పార్టీ ప్రకటించింది. ప్రజలు మనపై ఎంతో నమ్మకం ఉంచారని, ఆ నమ్మకాన్ని కాపాడుకుంటూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని కార్యకర్తలకు సూచించింది. తమిళనాడు అభివృద్ధి కోసం పయనిస్తున్న తరుణంలో, ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలను ఏమాత్రం హెచ్చరిక జారీ చేసింది.

# మద్యం షాపుల మూసివేతపై విశాల్ ప్రశంసలు.. సీఎం విజయ్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ఎమోషనల్ పోస్ట్





తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తీసుకున్న సాహసోపేత నిర్ణయంపై సినీ నటుడు విశాల్ ప్రశంసల వర్షం కురిపించారు. ప్రార్థన మందిరాలు, విద్యాసంస్థలు, ముఖ్యంగా పాఠశాలల సమీపంలో ఉన్న 717 మద్యం దుకాణాలను మూసివేస్తున్నట్లు సీఎం విజయ్ ప్రకటించడంపై విశాల్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ నిర్ణయం ఎంతో మంది విద్యార్థినులకు, సామాన్య ప్రజలకు పెద్ద ఊరటనిస్తుందని ఆయన కొనియాడారు.అలాగే విశాల్ తన పోస్ట్‌లో ఒక ఘటనపై ప్రస్తావిస్తూ.. 'ఆర్.కె. నగర్‌లో నేను కలిసిన ఒక విద్యార్థిని, ప్రతిరోజూ స్కూల్ నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు మద్యం షాపుల దగ్గర ఎదురయ్యే వేధింపుల గురించి, ఆ ఒత్తిడి గురించి ఫిర్యాదు చేసింది. ఆ అమ్మాయి లాంటి ఎంతో మంది విద్యార్థినులు, సామాన్యులు నేడు మీ నిర్ణయం పట్ల ఎంతో సంతోషంగా ఉన్నారు. వారి ముఖాల్లో మీరు చిరునవ్వు నింపారు' అని విశాల్ పేర్కొన్నారు. పాఠశాలల సమీపంలో మద్యం షాపులను తొలగించడం వల్ల సమాజంలో ఒక పెద్ద సమస్య తొలగిపోతుందని, సీఎం విజయ్ మరియు ఆయన ప్రభుత్వాన్ని తాను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని విశాల్ చెప్పుకొచ్చాడు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567